కాజీపేట, జూలై 1: జర్నలిస్టులు తమ విధి నిర్వహణతో పాటు విజ్ఞానశాస్త్రాన్ని ప్రచారం చేయడంలో ముందంజలో ఉండాలని నిట్ డైరెక్టర్ ఎన్‌వీ.రమణారావు అన్నారు. నిట్ టీఎల్‌సీ భవన్‌లో శుక్రవారం విజ్ఞాన్ ప్రసార్, భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక శాఖ స్కోప్ ప్రాజెక్ట్ సౌజన్యంతో విజ్ఞాన ప్రచారం - తెలుగు ప్రింట్, ఎలక్ట్రానిక్ సమాచార మాధ్యమాల పాత్ర అనే అంశంపై జర్నలిస్టులకు ఒక్క రోజు వర్క్‌షాపు నిర్వహించారు. ఈ వర్క్‌షాపులో నిట్ డైరెక్టర్ ఎన్‌వీ.రమణారావు హాజరై మాట్లాడారు. శాస్త్రీయ దృక్పథం, ప్రశ్నించే స్వభావం, మానవతా ధోరణి, పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతగా స్వీకరించాలన్నారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న అంశాలను క్షుణ్ణంగా పశీలించిన తర్వాతనే ప్రచురణ చేయాలన్నారు. నిట్ రిజిస్ట్రార్ ఎస్. గోవర్ధన్‌రావు మాట్లాడారు. మెరుగైన సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర కీలకమన్నారు. అణుపరిశోధనల ద్వారా సాటిలైట్స్, విద్యుత్, సౌరశక్తి లాంటి పరిశోధనలు జర్నలిస్టులు చేపట్టాలని అన్నారు. స్కోప్ కో- ఆర్డినేటర్ ఎ.రామచంద్రయ్య మాట్లాడారు. సైన్స్ అండ్ టెక్నాలజీని మురుగైన సమాజం కోసం తెలుగు పత్రికల ద్వారా, ఎలక్ట్రానిక్ మాధ్యమాల ద్వారా ప్రచారానికి గల అవకాశాలను సీనియర్ జర్నలిస్ట్ గోపాలకృష్ణ తెలిపారు. తెలుగు సాహిత్యం, రేడియో, టీవీ తీరుతెన్నులు ఆలిండియా రేడియో మాజీ డైరెక్టర్ నాగనూరి వేణుగోపాల్ తెలిపారు. ఈ వర్క్‌షాప్‌లో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.



బైక్‌తో విన్యాసం చేస్తున్న స్టంట్ మ్యాన్

రైడర్స్.. అదుర్స్

- మధ్య పేజీలో

- నిట్‌లో అబ్బురపరిచిన బైక్ స్టంట్స్
- స్ప్రింగ్ స్ప్రీలో ఆకట్టుకుంటున్న ఈవెంట్స్
- కట్టిపడేసిన అండర్‌గ్రౌండ్ అథారిటీ బ్యాండ్, సన్‌బార్ డీజే అస్త్రీస్ బృందాలు
- వసంతోవ్సవం నేడు ముగింపు
- రాత్రి 8 గంటల నుంచి 11 దాకా ఫ్యాషన్ షో

పాట పాడుతున్న దర్శన్‌రావల్

'స్ప్రింగ్' జోష్..



ముగిసిన మూడు రోజుల ఉత్సవం

- ఉర్రూతలూగించిన ఇంటర్నేషనల్ సింగర్ దర్శన్ రావల్
- ఆకట్టుకున్న విద్యార్థినుల ఫ్యాషన్ షో



వేదుకలను తిలకిస్తున్న సీపీ తరుణ్ జోషి, నిట్ డైరెక్టర్ రమణారావు





దక్షిణ భారతదేశంలోనే అతి పెద్ద కల్చరల్ ఫెస్ట్.. వందకు పైగా ఈవెంట్లు.. చిత్రకళ, క్యూ ప్యాక్టర్, గేమ్ జోమ్, హంగర్ గేమ్స్, నియాన్ క్రికెట్, పెట్రో ఒలంపిక్స్, ఫుట్సల్, స్లామ్‌డంక్, కామిక్ ఎగ్జిబిషన్, ట్రై డై, షార్ట్ ఫిలిం, ఫ్యాషన్ షో.. ఇలా పలు అంశాల్లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థినీ విద్యార్థులు మెదళ్లకు పదును పెట్టి తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. కాజీపేటలోని నిట్‌లో మూడు రోజుల పాటు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించిన స్ప్రింగ్ స్ప్రీ-2022(సృష్టి) ఆదివారం రాత్రి ముగిసింది. విద్యార్థినులు ఫ్యాషన్ షో నిర్వహించగా.. ఇంటర్నేషనల్ సింగర్ దర్శన్ రావల్ పాటకు విద్యార్థులు కాలు కదుపుతూ సందడి చేశారు.

- కాజీపేట రూరల్ - 8లో

సాక్షి వరంగల్ Mon, 11 April 2022
https://epaper.sakshi.com/c/67369578

నమస్తే తెలంగాణ

ఘనంగా ప్రపంచ రక్తదాతల దినోత్సవం

- పలుచోట్ల రక్తదాన శిబిరాల ఏర్పాటు
- ఉత్సాహంగా పాల్గొన్న యువత

హనుమకొండ/నయీంనగర్/వరంగల్/ఆత్మకూరు/పరకాల, జూన్ 14: ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు చోట్ల రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఎక్కువసార్లు రక్తదానం చేసిన వారిని సన్మానించారు. హనుమకొండ సుబేదారిలోని రెడ్‌క్రాస్‌లో అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ప్రెసిడెంట్, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ డాక్టర్ కే అనితారెడ్డి రక్తదానం చేశారు. 20 ఏళ్లుగా ఏటా 3 సార్లు రక్తదానం చేస్తున్నట్లు చెప్పారు. అందరూ రక్తదానం చేయడానికి ముందుకురావాలని కోరారు. అలాగే, నిట్ వరంగల్‌లో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో, రెడ్‌క్రాస్ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి నిట్ డైరెక్టర్ ఎన్వీ రమణరావు, డీన్‌పీ రవికుమార్ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 150 మంది రక్తదానం చేశారు. అలాగే, వరంగల్ ఏవీవీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సేలందిస్తున్న వలంటీర్లతో పాటు 38 సార్లు రక్తదానం చేసిన ఏవీవీ కాలేజీ ఎన్ఎస్ఎస్ అధికారి కోడిమాల శ్రీనివాసరావును ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సంజీవరావు, అధ్యాపకులు, విద్యార్థులు జయ, శ్రీదేవి, శివాని, రమ్య, సనా, సాయి, ప్రమోద్, కార్తికేయ, గణేశ్ పాల్గొన్నారు. ఆత్మకూరు మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన దూడం భాస్కర్ 27 సార్లు రక్తదానం చేయగా ఆయనను ఎంజీఎం బ్లడ్ బ్యాంకులో ఆర్ఎంవో అప్పలాప్రసాద్, వరంగల్ డీఎంహెచ్‌వో వెంకటరమణ, వైద్యసిబ్బంది అభినందించారు. అలాగే, ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని పరకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ప్రిన్సిపాల్ డాక్టర్ డీ సంతోష్‌కుమార్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఓదేలు, అధ్యాపకులు ఎం అరుణ, ఎల్ ఇందిరాదేవి, నవీన్, రాజయ్య, అశోక్‌కుమార్, రవికుమార్, సుస్మిత, అనిల్‌కుమార్, సుభాషిణి, రమ్యశ్రీ, సంజయ్, స్వప్న, రాజు, సందీప్ పాల్గొన్నారు.



వరంగల్ : ఏవీవీ కాలేజీలో శ్రీనివాసరావును సన్మానిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు



హనుమకొండ : రెడ్‌క్రాస్‌లో రక్తదానం చేస్తున్న అనితారెడ్డి



నయీంనగర్ : నిట్‌లో రక్తదానం చేస్తున్న విద్యార్థులు



ఆత్మకూరు : రక్తదానం చేస్తున్న భాస్కర్‌ను అభినందిస్తున్న వైద్యాధికారులు

Date : 15/06/2022 EditionName : HANUMAKONDA PageNo : Page 03

ఈనాడు
epaper.eenadu.net

రక్తదానంపై అపోహలు వద్దు



రక్తదానం చేసిన వ్యవసాయ కళాశాల విద్యార్థులతో అసోసియేట్ డీన్ డా. ఎం.బలరాం తదితరులు

ఎంజీఎం ఆసుపత్రి, న్యూస్‌టుడే: ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా మంగళవారం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, జిల్లా వైద్యఆరోగ్యశాఖ హనుమకొండ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఎన్‌ఐటీలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈశిబిరాన్ని ఎన్‌ఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ రమణారావు వర్చువల్ పద్ధతిలో ప్రారంభించి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని, రక్తదానం వల్ల మరొకరి ప్రాణాలు నిలిపిన వారవుతారన్నారు. రక్తదానం చేయడంలో అపోహాలు వీడాలని హనుమకొండ డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు అన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఐటీ డీన్ ప్రొఫెసర్ రవికుమార్, అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ మదన్‌మోహన్‌రావు, స్వప్న మాధురి, ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్, డెమో అశోక్‌రెడ్డి, రక్త నిధి కేంద్రం అధికారి డాక్టర్ కిషన్‌రావు, ఎన్‌ఐటీ వైద్యులు డాక్టర్ జైస్వాల్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ వ్యవసాయం: ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా మంగళవారం వరంగల్ వ్యవసాయ కళాశాల ఆవరణలో ప్రత్యేకంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో జరిగింది. 25 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. వీరిని అసోసియేట్ డీన్ డా.ఎం.బలరాం అభినందించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ఇన్‌చార్జి ఎం.శ్రీనివాసులు, అసిస్టెంట్ ప్రొఫెసర్ జి.సౌజన్య పాల్గొన్నారు. హనుమకొండలో సైకిల్ వాకర్స్ అసోసియేషనల్, ఇంటర్నేషనల్ సైకిల్ రైడర్స్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పబ్లిక్ గార్డెన్, కేయూ జంక్షన్ల వద్ద మొదలైన సైకిల్ ర్యాలీ కాజీపేట వరకు సాగింది. సంఘాల ప్రతినిధులు లక్ష్మీనారాయణ, పులి వెంట ఆనంత్, నర్సయ్య, దేశిని శేఖర్‌గౌడ్, రాజు, సత్యనారాయణ, సుదర్శన్, శ్రీతన్ పాల్గొన్నారు.

ఆత్మకూరు: తిరుమలగిరికి చెందిన రెడీ మార్ రైట్ టు ఇన్ఫర్మేషన్ ఆర్గనైజేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు దూడం భాస్కర్ మంగళవారం ఎంజీఎం ఆసుపత్రిలో 27వ సారి రక్తదానం చేశారు. ఆసుపత్రి వైద్యులు ధ్రువపత్రం అందజేశారు.



హనుమకొండలో అవగాహన కలిగిస్తున్న సైకిల్ రైడర్స్, వాకర్స్ సంఘాల ప్రతినిధులు



నిట్‌లో దాతలకు ప్రశంసా పత్రాలిచ్చి అభినందిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు

పరకాల: పరకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డీ. సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని నిర్వహించారు. అధ్యాపకులు అరుణ, ఇందిరాదేవి, నవీన్, రాజయ్య, అశోక్, రవికుమార్, సుస్మిత పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ధర్మారెడ్డికి మంత్రి సన్మానం..




పరకాల, న్యూస్‌టుడే: ఉత్తమ బ్లడ్ డోనర్ మోటివేటర్‌గా పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా సన్మానం పొందారు. నియోజకవర్గంలో పలు సందర్భాల్లో రక్తదాన శిబిరాలు నిర్వహించినందుకు ఎమ్మెల్యేకు ప్రశంసా పత్రం అందజేసి సన్మానించారు. అయిదేళ్లలో రక్తదాన శిబిరాల ద్వారా ఏడు వేలకుపైగా మంది నుంచి రక్తాన్ని సేకరించారన్నారు.

Date : 15/06/2022 EditionName : TELANGANA(HANUMAKONDA) PageNo :

వాన నీరు ఇంకే సరికొత్త రహదారులు

● అభివృద్ధి చేసిన ఎన్‌ఐటీ పరిశోధక విద్యార్థి

ఈనాడు, వరంగల్



పోరస్ విధానంలో రూపొందించిన తారు రోడ్డు నమూనా

వర్షాలు బాగా కురిస్తే మట్టి రోడ్లపై నిలిచిన నీరు భూమిలోకి ఇంకినట్టు.. తారు, సిమెంటు రోడ్లపై ఇంకదు. రహదారులపై గుంతలు ఉంటే నీళ్లు వారాల పాటు అలాగే నిలిచిపోతాయి. ఈ సమస్యకు వరంగల్ ఎన్‌ఐటీ సివిల్ ఇంజినీరింగ్ పరిశోధక విద్యార్థి గుమ్మడి చిరంజీవి.. ప్రొఫెసర్ ఎస్.శంకర్ మార్గదర్శనంలో ప్రత్యామ్నాయం చూపారు. పోరస్ తారు రహదారిని అభివృద్ధి చేశారు. ఈ విధానంలో భారీ వర్షాలు కురిసినా వెంటవెంటనే నీరు రహదారి లోపలికి ఇంకుతాయి. లోపలున్న మరికొన్ని పొరల్లో చేరి నిదానంగా పక్కనున్న డ్రైన్లలోకి వెళతాయి.



తయారీ విధానాన్ని వివరిస్తున్న గుమ్మడి చిరంజీవి

వర్షం ద్వారా వచ్చే చెత్తా చెదారాన్ని వడకట్టి నీటిని మాత్రమే లోనికి పంపేంత సూక్ష్మ రంధ్రాలతో తారు, సిమెంటును రూపొందించడం ఈ విధానం ప్రత్యేకత. ఎన్‌ఐటీ ప్రయోగశాలలో ఈ విధానంలో నమూనా తయారు చేసి పరీక్షించారు. క్యాంపస్‌లో 50 మీటర్ల మేర ఈ విధానంలో రహదారిని త్వరలో నిర్మిస్తామని ఈ పరిశోధనకు గైడ్‌గా ఉన్న ప్రొఫెసర్ శంకర్ తెలిపారు.

JEE ADVANCED Ranks - 2021
6000 లోపు ర్యాంకులు సాధించిన మా విద్యార్థులు
60 110 148 191 464
702 1055 1110 1431 1709
2033 3123 5908
అడ్మిషన్లు జరుగుచున్నవి.
కృష్ణవేణి కాలేజీ
IIT & Medical Academy
హన్మకొండ: 9705622299
కొత్తగూడెం • మణుగూరు • పాల్వంచ • ఖమ్మం

ఈనాడు
epaper.eenadu.net

ఫ్యాషన్ షో.. అదరహో..!!





నిట్‌లో ముగిసిన వసంతోత్సవం

తళుకుబెళుకుల ఫ్యాషన్ షోలో అలరిస్తున్న విద్యార్థినులు

స్టూడెంట్, నిట్ క్యాంపస్

అరుణ్మమన్న, సీసీ గాయకులు పాటలు.. దుమ్మురేపిన డీజే రాక్ బ్యాండ్‌లు, అందమైన తళుకుబెళుకుల నృత్యాలు, ఫ్లెక్సిమాబ్‌లు, కేస్ పెయింటింగ్‌లు, అబ్బురపరిచే క్రీడలు, ఒళ్లు గగుర్పొడిచే సైకిల్ విన్యాసాలు.. ఇలా ఎన్నో.. ఎన్నెన్నో.. నిట్‌లో మూడు రోజుల పాటు నిర్వహించిన వసంతోత్సవాలు ఆదివారంతో ముగిశాయి. ఆదివారం అర్ధరాత్రి వరకు సాగిన ఫ్యాషన్ షో.. అదరహో అనిపించింది. సంప్రదాయ దుస్తుల్లో యువత మెరిసిపోయారు. అమ్మాయిల పయ్యారి నడకలు యువతను కేరింతలు పెట్టించాయి. మిస్టర్ స్టూడెంట్, మిస్ స్టూడెంట్ సింధూరక ఇన్‌స్టాగ్రాంలో పెట్టిన చిత్రాలకు ఎక్కువ లైక్‌లు వచ్చాయి. వీరిని ఓటింగ్ పద్ధతిలో విజేతలుగా ప్రకటించి డైరెక్టర్ ఎన్.వి.రమణారావు పతకం అందించారు.

తళుకుబెళుకుల ఫ్యాషన్ షోలో అలరిస్తున్న విద్యార్థినులు

తొలిరోజు సీపీ తరుణ్‌జోషి, నిట్ డైరెక్టర్ ఎన్.వి.రమణారావు

తరువాత అందాల ప్రదర్శన నిర్వహించారు. కొవిడ్ అనంతరం రెండేళ్ల తరువాత జరిగిన వసంతోత్సవాలు జూనియర్లతోపాటు వివిధ సంవత్సరం విద్యార్థుల్లో జోష్ నింపింది. విద్యార్థులు, ఇతర విభాగాల సమన్వయంతో విజయవంతమైంది. సీపీ తరుణ్‌జోష్ బ్రిండే దుస్తుల్లో వచ్చి అలరించారు.

ఉర్రూతలూగించిన 'దర్శన్ రావల్'

గుజరాత్‌కు చెందిన ప్రముఖ హిందీ చలనచిత్ర గాయకుడు దర్శన్ రావల్ ఆలపించిన గీతాలకు విద్యార్థులు ఉర్రూతలూగారు. సుమారు రెండు గంటల పాటు డీజే పాటలు, స్నేహులు వేస్తూ హైమరపించారు. అదివారం ఉదయం నుంచి రాత్రి వరకు నిర్వహించిన కార్యక్రమాలు సందడిగా కొనసాగాయి. మూడు రోజులు అందరూ ఉత్సాహంగా పాల్గొని కళలను ప్రదర్శించారు.



పాడుతున్న దర్శన్ రావల్




జనంలో చిక్కుకుపోయిన విద్యార్థిని బయటకు తీసుకొస్తున్న భద్రతా సిబ్బంది

Date : 11/04/2022 EditionName : TELANGANA(WARANGAL) PageNo :

రసాయన శాస్త్ర ప్రాధమిక అంశాల పై పట్టు అవసరం

– ఎన్ఐటీ సైన్సు విభాగాల డీన్ ఆచార్య వి రాజేశ్వర్ రావు



హన్మకొండ జిల్లా(జై భీమ్ ప్రతినిధి)

విశ్వవిద్యాలయ రసాయన శాస్త్ర విభాగ అద్వర్యంలో విశ్వవిద్యాయలయ రసాయన శాస్త్ర విభాగ సెమినార్ హాల్ నందు ఇంపాక్ట్ అండ్ ఇంపార్టెన్స్ అఫ్ ఆర్గానిక్ కెమిస్ట్రీ ఇన్ సొసైటీ అనే అంశంపై పాలిటెక్నిక్ రసాయన శాస్త్ర విభాగ అధ్యాపకులకు నిర్వహిస్తున్న 3 వారాల వర్క్ షాప్ లో ప్రస్తుతం రసాయన శాస్త్రంలో వస్తున్న వివిధ మార్పులను పవర్ పాయింట్ లో వివరిస్తూ విస్తృత ఉపన్యాసం చేసారు, ప్రస్తుత పారిశ్రామికీకరణ అబివృద్ధి రసాయన శాస్త్రంపై ఆధార పడి ఉందని, రసాయన శాస్త్రం ఉపయోగించి ఔషధాలు, ప్లాస్టిక్, ఎరువులు, శక్తినిచ్చే ఇందనాలు, డిటేర్జేంట్లు తయారు చేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో విభాగాదిపతి ఆచార్య బ్రహ్మేశ్వరితో పాటు పాలిటెక్నిక్ రసాయన శాస్త్ర విభాగ అధ్యాపకులు పాల్గొన్నారు.

ABN ఆంధ్రజ్యోతి

అదిరే.. అదిరే..

నిట్‌లో ముగిసిన స్ప్రింగ్ స్ప్రీ వేడుకలు

- చివరి రోజున అలరించిన ఫ్యాషన్ షో
- ఆకట్టుకున్న బాలీవుడ్ సింగర్ దర్శన్ రావల్ మ్యూజిక్ షో
- జోరుగా సాగిన ఈవెంట్స్ ఫైనల్స్
- విజేతలకు బహుమతుల ప్రకటన
- తిరుగు ముఖం పట్టిన విద్యార్థులు




మ్యూజికల్ నైట్ సందర్భంగా కేరింతలు కొడుతున్న విద్యార్థులు



నిట్ క్యాంపస్ (కాజీపేట), ఏప్రిల్ 10: ప్రతిష్ఠాత్మక వరంగల్ జాతీయ సాంకేతిక కళాశాల (నిట్)లో ఆదివారం చివరి రోజు స్ప్రింగ్ స్ప్రీ వేడుకలు ఉర్రూతలూగించాయి. రెండు రోజుల పాటు నిర్వహించిన వివిధ స్పాట్‌లైట్, ఇండోర్, ఔట్‌డోర్ ఈవెంట్లు, పోటీల ఫైనల్స్ మూడో రోజు ఉత్కంఠ భరితంగా సాగాయి. సాయంత్రం నిర్వహించిన ఫ్యాషన్‌షో విద్యార్థులను కట్టిపడేసింది. వివిధ రకాల దుస్తులను ధరించిన విద్యార్థులు చేసిన ర్యాంప్ వాక్ హంషారెత్తించింది. చివరగా రాత్రి బాలీవుడ్ సంచలన గాయకుడు, మ్యూజిక్ కంపోజర్ దర్శన్ రావల్ మ్యూజికల్ నైట్‌ను దుమ్ములేపింది.

ఈవెంట్లు

ఫ్యూచ్కార్ ఈవెంట్‌లో భాగంగా నిర్వహించిన ఫ్లైఛాలజీ క్విజ్ విద్యార్థుల మెదడుకు పదును పెట్టింది. ఇంజనీరింగ్ విద్యను అభ్యసించే విద్యార్థులకు పురాతేతిహాసాలతో ఏమంత పరిచయం ఉండదనే అపోహ ఉంది. కానీ అది తప్పని ఈ క్విజ్ నిరూపించింది. ఈ క్విజ్‌లో భాగంగా వివిధ పురాణాలు, ఇతిహాసాలు, వేదాలు, ఉపనిషత్తుల గురించి అడిగిన ప్రశ్నలకు ఎవరు ఎక్కువగా నమోదానాలు చెప్పారో వారిని విజేతలుగా ప్రకటించారు. చాలా మంది విజేతలు ఈ క్విజ్‌లో ఆసక్తిగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. తెలుగు సినిమాలపై నిర్వహించిన మరో క్విజ్ కూడా ఆకట్టుకున్నది. చిత్ర కళ పేరుతో తెలుగు సినిమాలకు సంబంధించి కళలు, చరిత్ర, సంస్కృతి తదితర అంశాలపై అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు చక్కని సమాధానాలు చెప్పి అబ్బురపరిచారు. గేమ్ జోమ్ వంటి కొత్త ఆటల్లో విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. స్పాట్ ఈవెంట్లలో భాగంగా నిర్వహించిన నిట్ మేళాలో వివిధ ఆటల పోటీలను నిర్వహించారు. కామిక్ ఎగ్జిబిషన్ వినోదాన్ని పంచింది.

ఎస్కేప్ రూమ్‌లో విద్యార్థులు చేసిన సందడి అంతా ఇంతా కాదు. కరోనా టీకాటలోసు ఓ హాలులో విద్యార్థులు వెళ్లి ఓ బాక్స్‌లో ఉన్న కీ ఆధారంగా పలు గదులను తెరుస్తూ అందులో ఉన్న ఆర్టికల్స్ కరోనా వ్యాప్తి తయారు చేసే ఈవెంట్ విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. మరో కాన్ఫరెన్స్ హాలులో జరిగిన అనివెల్ గేమ్‌లో ముఖవిక్రాల ఆధారంగా వ్యక్తులు, ప్రదేశాల పేర్లు చెప్పే గేమ్‌లో 80మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మెకానిక్ డిపార్ట్‌మెంట్‌లో గేమ్‌జోమ్ నిర్వహించగా, పది మంది విద్యార్థులు పాల్గొన్నారు. బడుగురు ఒక జట్టుగా మరో బడుగురు మరో జట్టుగా కంప్యూటర్‌లో గేమ్‌మోడ్ నిర్వహించారు. ఆటోకింగ్ డిపెండింగ్ మాట్ చేస్తూ నిర్వహించిన ఈ గేమ్‌లో 13 పాయింట్స్ లభించిన జట్టును విజేతగా ప్రకటించారు. ఖుళాపమ్మ స్ప్రింగ్ స్ప్రీలో భాగంగా ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్ విద్యార్థులతో కిటకిటలాడాయి. అలాగే వివిధ రాష్ట్రాల వంటకాలను ఇందులో అందుబాటులో ఉంచారు. విద్యార్థులతో పాటు అధ్యాపకులు, సిబ్బంది సైతం ఈ వంటకాలను రుచి చూశారు.

షార్ట్‌ఫిల్మ్‌లు

నిట్ క్యాంపస్‌లోని అంబేద్కర్ లర్నింగ్ సెంటర్‌లో పొట్లూరి క్లబ్ ఆధ్వర్యంలో డైరెక్టర్స్ కట్ షార్ట్ ఫిల్మ్ డిస్ప్లే షో జరిగింది. ఇందులో దేశవ్యాప్తంగా 17షార్ట్‌ఫిల్మ్‌లను ప్రదర్శించారు. వీటిని విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. వివిధ జతి వ్యక్తులపై తీసిన ఈ షార్ట్ ఫిల్మ్‌ల విద్యార్థులు సృజనాత్మకతకు అద్దం పట్టాయి. దాదాపు 70కిపైగా షార్ట్ ఫిల్మ్‌లను ప్రదర్శించగా వీటిలో మూడింటిని ఉత్తమమైనవిగా ఎంపిక చేశారు. విజేతగా హైదరాబాద్‌కు చెందిన వీఎన్ సింహ్ దీప్ షార్ట్‌ఫిల్మ్ ఎంపికైంది.

ఫ్యాషన్‌షో అదుర్స్

నిట్‌లో రాత్రి జరిగిన ఫ్యాషన్ షో దుమ్ములేపింది. ఎడ్యూర్ టీమ్ స్టేడియంలో నిర్వహించిన ఫ్యాషన్ షోకు దేశవ్యాప్తంగా తరలివచ్చిన నిట్, ఐఐటీ స్టూడెంట్స్ వీడా అయ్యారు. 19 మంది అమ్మాయిలు విడివిడిగా, జంటగా పాశ్చాత్య, భారతీయ దుస్తులను ధరించి హొయలొలికారు. క్యాట్‌వాక్, డిజైనర్ వాక్‌లతో స్టేజ్‌పై నవనవ్య ఆకట్టుకున్నారు. ఐదులో ఉత్తమమైన డ్రెస్ డిజైన్లను ఎంపిక చేసి బహుమతులను ప్రకటించారు. ఫ్యాషన్ షోను విద్యార్థులు తమ మొబైల్‌ఫోన్‌లో బంధించేందుకు పోటీపడ్డారు.

మ్యూజికల్ నైట్

స్ప్రింగ్ స్ప్రీ ముగింపు వేడుకలో భాగంగా బాలీవుడ్ సెన్సేషనల్ సింగర్, మ్యూజిక్ కంపోజర్, లిరిక్ రైటర్ కూడా అయిన దర్శన్ రావల్ ప్రోషో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సుమారు మూడు గంటల పాటు సాగిన ఈ సంగీత విభావరి విద్యార్థులను ఉర్రూతలూగించింది. రావల్ పాడిన ప్రతీ పాటకు విద్యార్థులు చిందులేశారు. 'ఎక్ లడ్కీ కో దేఖా తోఐసా లగా', 'జబ్ తుమ్ చాహో', 'మై హసా చాంద్ జైసా' లాంటి హిట్ సాంగ్స్‌తో రావల్ సంగీత ప్రపంచంలో విద్యార్థులను ఓలలాడించారు. మ్యూజికల్ నైట్ జరుగుతున్నంత సేపు విద్యార్థులను నియంత్రించడం సెక్యూరిటీ సిబ్బందికి తలకుమించిన భారంగా మారింది. దర్శన్‌రావల్ సుమారు పదిహేనుపరకు పాటలు పాడి విద్యార్థులను సంగీత మత్తులో ముంచెత్తాడు.

Date : 11/04/2022 EditionName : Warangal PageNo : 5







హోరెత్తించిన నిట్

ముగిసిన స్ప్రింగ్ స్ప్రీ వేడుకలు

మూడ్రోజుల పాటు హోరెత్తించిన స్ప్రింగ్ స్ప్రీ వేడుకలు ఆదివారం ముగిశాయి. ముగింపు సందర్భంగా ఆటపాటలతో నిట్ ప్రాంగణాన్ని సందడి చేశారు. చివరి రోజు మ్యూజిక్, డాన్స్, ఫ్యాషన్ షో, కామెడీ, పేయింటింగ్, ఫేస్ ఆర్ట్ తదితర ఈవెంట్లు నిర్వహించారు. చీఫ్ గెస్టుగా బాలీవుడ్ సింగర్ దర్శన్ రావల్ పాల్గొని, తన పాటలతో జోష్ నింపారు. ఈ ప్రోగ్రాంలో మొత్తం 64 టీంలు పాల్గొనగా.. 50కి పైగా ఈవెంట్లు జరిగాయి.

- కాజీపేట, వరంగల్ ఫొటోగ్రాఫర్, వెలుగు






బాలీవుడ్ సింగర్ దర్శన్ రావల్

V6 వెలుగు Mon, 11 April 2022
https://epaper.v6velugu.com/c/67375867

నమస్తే తెలంగాణ

పుక్ జోష్..

- హుషారు నింపిన సింగర్ దర్శన్ రావల్
- ఆటాపాటలతో దుమ్ములేపిన విద్యార్థులు
- ర్యాంప్‌వ్యాక్‌తో మంత్రముగ్ధుల్ని చేసిన మగువలు
- చివరి రోజు కోలాహలంగా నిట్
- ఉత్సాహంగా ముగిసిన వసంతోత్సవం
- వేలాదిగా తరలివచ్చిన స్టూడెంట్స్

నయీంనగర్, ఏప్రిల్ 10 : నిట్ వరంగల్ ఆది వారం సందడిగా మారింది. సృష్టి ఇతివృత్తంతో నిర్వహించిన స్ప్రింగ్ స్ప్రీ-2022 ముగిసింది. దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద సాంస్కృతికోత్స వంలో భాగంగా ఆఖరి రోజు విద్యార్థులు ఆడిపా డారు. సుమారు 4 వేల మంది విద్యార్థులు హాజరై ఈవెంట్లతో ఆకట్టుకున్నారు. ప్రముఖ బాలీవుడ్ గాయకుడు దర్శన్ రావల్ నిట్ మైదానంలో తన పాటలతో విద్యార్థులను ఉర్రూతలూగించాడు. నృత్యాలు చేయిస్తూ వారితో మరింత జోష్ నింపాడు.

ర్యాంప్ వాక్ అదుర్స్..

నిట్‌లో రాత్రి విద్యార్థులు ఫ్యాషన్ నిర్వహించి ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నారు. చక్కటి వేషధార ణతో ర్యాంపు వాక్‌తో సందడి చేశారు.

కరోనాతో రెండు సంవత్సరాలు దూరం..

ప్రతి సంవత్సరం నిర్వహించే వసంతోత్సవానికి నాలుగు లేదా ఐదు నెలల సమయం ఉంటుంది. కొవిడ్ దెబ్బతో నిట్ విద్యార్థులకు రెండు సంవత్స రాలుగా స్ప్రింగ్ స్ప్రీకి దూరమయ్యారు. అయితే ఈ సంవత్సరం నిర్వహించాలని విద్యార్థులు అధి కారులను అడుగడంతో వెంటనే స్పందించారు. తక్కువ సమయం ఉండడంతో ఈ స్ప్రింగ్ స్ప్రీని విజయవంతం చేశారు.

సంతోషంగా ఉంది..



స్ప్రింగ్ స్ప్రీ ని విజయవంతం చేయా లంటే ఎంతో సమయం కావాలి. కానీ, అధైర్యపడకుండా తక్కువ సమయంలో విజయం సాధించడం చాలా సంతోషంగా ఉంది. తోటి విద్యార్థులు, జూనియర్లు ఎంతో సహకారం అందించారు.

-ప్రశాంత్, రాచమల్ల(నిట్ ప్రెసిడెంట్)

అధికారులు స్పందించారు..



వసంతోత్సవం నిర్వహిస్తాం అని చెప్పడంతో వెంటనే నిట్ డైరెక్టర్ ఎన్వీ రమణారావు, రిజిస్ట్రార్ గోవర్ధన్‌రావు, డీన్ రవికుమార్ పులి, ఫ్యాకల్టీ అడ్వైజర్ వేణూవినోద్ స్పందించారు. మాకు కావాల్సిన ఏర్పాట్లు చేశారు. ప్రోగ్రాం ఏలా చేస్తే బాగుంటుందని సలహాలు, సూచనలు ఇచ్చారు.

– దాసరి సాయి రోహిత్, కోఆర్డినేటర్

ఎంతో కష్ట పడ్డాం..



ఇంత పెద్ద ఈవెంట్ సక్సెస్ చేయడానికి ఎంతో కష్ట పడ్డాం. ఆ కష్టమే నేడు ఈఫలితం. రాత్రింబవళ్లు నిద్రలేకుండా విద్యార్థులను సమన్వయం చేసుకుంటూ తగిన సూచనలు అందిస్తూ ముందుకు వెళ్లాను. దీంతో నాలో ఇంకా విశ్వాసం పెరిగింది.

– అజ్మీరా పూజిత, కోఆర్డినేటర్

Date : 11/04/2022 EditionName : HANUMAKONDA PageNo : Page 07

ABN ఆంధ్రజ్యోతి

స్ప్రింగ్ ఫీవర్

నిట్‌లో ఉల్లాసంగా రెండోరోజు స్ప్రింగ్ స్ప్రీ వేడుకలు

- ఉత్సాహంగా ఈవెంట్లలో పాల్గొన్న విద్యార్థులు
- అదరగొట్టిన బ్రేక్ స్టంట్స్
- దుమ్మురేపిన నైట్ అడ్డా, ప్రోషో
- అలరించిన రాక్ బ్యాండ్, సన్‌బర్న్ డీజే
- నేడు ముగింపు.. బహుమతుల ప్రదానం..



నిట్ క్యాంపస్ (కాజీపేట), ఏప్రిల్ 9: వరంగల్‌లోని ప్రతిష్ఠాత్మకమైన నిట్ కళాశాలలో శనివారం స్ప్రింగ్ స్ప్రీ రెండోరోజు ఈవెంట్లు ఫుల్‌గా సందడిగా సాగాయి. దేశంలోని వివిధ నిట్, ఐఐటీ కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. నువ్వానేనా అన్నట్లు పోటీ పడ్డారు. శుక్రవారం ప్రారంభమైన మొత్తం 50కిపైగా ఈవెంట్లు శనివారం సెమీఫైనల్స్‌కు చేరుకున్నాయి. వీటిల్లో అర్హత సాధించినవారు ఆదివారం ముగింపు రోజున జరిగే ఫైనల్స్ పాల్గొంటారు. ఇందులో విజేతలైన వారికి నగదు బహుమతులను అందజేస్తారు.

ఆసక్తికరంగా ఈవెంట్లు

నిట్‌లో శనివారం ఈవెంట్లు ఆసక్తికరంగా సాగాయి. పన్‌అడ్డా, ఫుడీ లేబుల్ వాల్, పాప్‌దాట్, రిలేరో ఒలింపిక్ ఈవెంట్స్‌లో పాల్గొనటానికి స్టూడెంట్స్ ఉత్సాహం చూపించారు. కుమ్మరి చక్రంపై తయారుచేసిన తడిమట్టిని చాటుతూ హనుమకొండ పోచమ్మకుంటకు చెందిన వెంకన్న ప్రత్యక్షంగా చేసిన కుండలు, ఇతర వస్తువులకు విద్యార్థులు ఫిదా అయ్యారు. కొందరు మట్టితో కుండలు, ఇతర వస్తువులు పోటీపడి విద్యా ర్థులు కూడా తయారు చేశారు. పన్ అడ్డాలో ఒక హాలులో త్రయాంగిల్ ఆకారంలో కప్పులు అమర్చి బంతితో ఒక్కొక్క కప్పును పడేస్తూ చివర్లన గేమ్‌లో సరదాగా గడిపారు. ఇండివిజువల్ వాల్ ఈవెంట్స్‌లో స్టూడెంట్స్ చేతు లకు రంగులతో వాల్ పైఉన్న ట్రాయాంగ్ షీట్‌కు తమ చేతిముద్రలు వేసి ఐక్యతను చాటుకున్నారు. ఇక పాప్‌దాట్‌లోని హాలులో బెలూన్‌ను పేల్చే గేమ్‌లో స్టూడెంట్స్ పోటీ పడ్డారు. రెడ్‌రో ఒలంపిక్‌లో భాగంతో గురిచూసి కొట్టే మాదిరిలో వివిధ క్యాంపస్‌లకు చెందిన వారు పాల్గొన్నారు. అలాగే సాఫ్ట్‌బైట్ ఈవెంట్లయిన బడ్డీ, గేమ్ ఫోన్, కూచ్‌వాకర్ మేనర్ కింగ్ పోటీలు జరిగాయి. ప్రధాన పాటల పోటీకి సంబంధించిన బడ్డీ ఈవెంట్‌లో సుమారు 70మంది విద్యార్థులు పాల్గొని పాటలు పాడి ఆకట్టుకున్నారు. ఇంపల్‌లో బాగాపాడిన వారిని ఆదివారం ఫైనల్‌లో ఎంపిక చేస్తారు. మరో స్పాట్ ఫైన్ ఈవెంట్ అయిన చాయిస్ ఇఫ్ వర్స్‌లో భాగంగా నిర్వహించిన ఏఎన్‌ఎక్స్ పోటీలోనూ విద్యార్థులు హోరాహోరీగా పోటీ పడ్డారు. ఇది ప్రధానంగా వ్యాన రచన, వక్తృత్వ పోటీ. చెస్, తుంబోలా వంటి ఆటలను కూడా నిర్వహించారు. గెస్ ది క్రాక్ ఈవెంట్ విద్యార్థులను మినేదార్ని పంచింది. ఈ ఈవెంట్‌లో 90 మంది పాల్గొన్నారు. వీరిలో సెమీఫైనల్‌కు 20 మంది అర్హత సాధించారు. ఈ ఈవెంట్‌లో భాగంగా ఒక మ్యూజిక్ క్రాక్ ఇస్తారు. ఆది ఏ పాటకు సంబంధించింది సరిగా చెప్పినవారిని విజేతగా ప్రకటిస్తారు.

ఇండివిజువల్ వాల్ ఈవెంట్‌లో భాగంగా చేతులకు రంగులు పూసుకున్న విద్యార్థినులు

ఫన్ అడ్డా ఈవెంట్

పాప్ దాట్ ఈవెంట్‌లో పాల్గొంటున్న స్టూడెంట్స్



ప్రో షోలో పాటలు పాడుకున్న దృశ్యం

ఉద్ధృతంగా ఊగించిన డ్యాన్స్.. ప్రో షో

నిట్ ఆడిటోరియేషన్ బిల్డింగ్‌ముందు ఓపెన్ లో జరిగిన డ్యాన్స్ స్టూడెంట్‌లో నిట్ విద్యార్థులు ఫ్యాషన్, వెస్ట్రన్ డ్యాన్సులు చేస్తూ ఉర్రూతలూగించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు తెలుగు, హిందీ పాటలకు డ్యాన్సులు చేస్తూ ఎంజాయ్ చేశారు. తర్వాత నిట్ స్టేడియంలో నైట్‌వాల్స్ వేదుతో కళకళ్లాడుతూ అండర్ గ్రౌండ్ ఆఫారిటీ టీం, సన్‌బన్ డీజేతో పాటలు పాడుతూ నిర్వహించిన ప్రోషోలో విద్యార్థులు ఉత్సాహంగా గడిపారు. నిట్ క్యాంపస్ స్టూడెంట్స్ కూడా బాయిన్ అయి పాటలు పాడుతూ డ్యాన్సులు చేస్తూ ఎంజాయ్ చేశారు. మూడుగంటలపాటు సాగిన ఈ డీజే కార్యక్రమాన్ని తిలకించేందుకు వచ్చిన వారితో నిట్ క్యాంపస్ కిక్కిరిసిపోయింది.

నేడు ముగింపు

స్ప్రింగ్ స్ప్రీ మూడు రోజుల వేడుకలు ఆదివారంతో ముగుస్తాయి. వేడుకల ముగింపు రోజున విద్యార్థులు తీపిన ఉత్తమ షార్ట్‌ఫిల్మ్‌ల ప్రదర్శన, ఫ్యాషన్ షో తదితర కార్యక్రమాలు ఉంటాయి. వీటితో పాటు ప్రోషోలో భాగంగా బాలీవుడ్ సెన్సేషనల్ సింగర్ దర్శన్ రావల్ మ్యూజికల్ నైట్ ఉంటుంది. మెత్తంగా స్ప్రింగ్ స్ప్రీ రెండోరోజు ఇతరప్రాంతాల విద్యార్థులతో పాటు స్థానికులతో క్యాంపస్ కళకళలాడింది. క్యాంపస్‌లో శనివారం ప్రతి ఈవెంట్‌ల వద్ద, ఇతరత్రా ప్రాంతాల్లో విద్యార్థులు ఫొటోలకు ఫోజులిస్తూ కలర్ ఫుల్‌గా మార్చారు.

వెంటనే కావలెను
+ KITCHEN SUPERVISOR & ASSISTANTS

Date : 10/04/2022 EditionName : Warangal PageNo : 7



రైడర్స్.. అదుర్స్

- నిట్‌లో అబ్బురపరిచిన బైక్ స్టంట్స్
- స్ప్రింగ్ స్ప్రీలో ఆకట్టుకుంటున్న ఈవెంట్స్
- కట్టిపడేసిన అండర్‌గ్రౌండ్ అథారిటీ బ్యాండ్, సన్‌బార్ డీజే అస్ట్రీస్ బృందాలు
- వసంతోత్సవం నేడు ముగింపు
- రాత్రి 8గంటల నుంచి 11దాకా ఫ్యాషన్ షో

నయీంనగర్, ఏప్రిల్ 9 : రయ్ రయ్ మంటూ దూసుకుపోయే బైక్‌లు.. పెద్ద సైలెన్సర్లు, హారన్ల మోతల నడుమ రైడర్ల విన్యాసాలు.. వాటిని ఆసక్తిగా తిలకిస్తూ విద్యార్థులు వేసే ఈలలు, అరుపులతో నిట్ ప్రాంగణం మార్మోగింది. స్ప్రింగ్ స్ప్రీలో భాగంగా రెండో రోజు శనివారం నిర్వహించిన కేటీఎం బైక్ స్టంట్స్, అండర్ గ్రౌండ్ అథారిటీ బ్యాండ్, సన్‌బార్ డీజే అస్ట్రీస్, ఎస్కేప్ రూం బృందాల ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇందుకోసం నిట్ మైదానంలో ప్రత్యేక స్టేజీ ఏర్పాటుచేయగా బృందం పాడిన పాటలు విద్యార్థులను హుషారెత్తించాయి. దీనికి తోడు పలు వెరైటీ డీజే సౌండ్లకు విద్యార్థులు తమను తాము మరచిపోయి ఉర్రూతలూగారు. మరోవైపు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులతో నిట్‌కు కొత్తందం వచ్చినట్లయింది. రెండు రోజుల పాటు పలు ఈవెంట్లు, కల్చరల్ ఫెస్ట్‌లతో ఉత్సాహం నింపిన వసంతోత్సవాలు ఆదివారం ముగియనున్నాయి. ఇందులో పాల్గొని, ప్రతిభ చూపిన వారికి నేడు బహుమతులు ప్రదానం చేయనున్నారు. రాత్రి 8గంటల నుంచి విద్యార్థుల ఫ్యాషన్ షో ఉంటుంది.ప్రముఖ బాలీవుడ్ సింగర్ దర్శన్‌రావల్ తన గ్రాతంతో శ్రోతలను కట్టిపడేశారు.



పాటలకు కేరింతలు కొడుతున్న విద్యార్థులు



ప్రముఖ బాలీవుడ్ గాయకుడు దర్శన్‌రావల్

చాలా థ్రిల్లింగ్‌గా అనిపించింది..



నేను స్టంట్స్‌ను నేరుగా చూస్తానని కలలో కూడా అనుకోలేదు. టీవీలు, ఫోన్లలో చూడడమే తప్ప.. ఎప్పుడూ లైవ్‌గా చూడలేదు. అలాంటిది నేను స్టంట్స్‌ను దగ్గరగా చూడడం చాలా హ్యాపీగా, థ్రిల్లింగ్‌గా అనిపించింది.

- నిహిత



బైక్ స్టంట్స్‌ను తిలకిస్తున్న విద్యార్థినులు



నమస్తే తెలంగాణ



వేడుకలను తిలకించేందుకు వేలాదిగా వచ్చిన విద్యార్థులు

ఫుల్ జోష్

7

- హుషారు నింపిన సింగర్ దర్శనీరావల్
- ఆటాపాటలతో దుమ్ము లేపిన విద్యార్థులు
- ర్యాంప్‌వాక్‌తో మంత్రముగ్ధుల్ని చేసిన మగువలు
- చివరి రోజు కోలాహలంగా నిట్
- ఉత్సాహంగా ముగిసిన వసంతోత్సవం
- వేలాదిగా తరలివచ్చిన స్టూడెంట్స్



పాట పాడుతున్న దర్శన్ రావల్

ఆటాపాటల నడుమ విద్యార్థుల కేరింతలు.. స్టేజీపై ర్యాంప్‌వాక్‌తో హొయలుపోతూ తమ అందాలతో మంత్రముగ్ధుల్ని చేసిన మగువలు.. బాలివుడ్ సింగర్ దర్శన్‌రావల్ సాంగ్స్‌తో మైమరచి స్టెప్పులేస్తూ కుర్ర కారు చేసిన హంగామాతో నిట్ మైదానం కోలాహలంగా మారింది. మూడు రోజుల నుంచి పలు ఈవెంట్లు, షోలు, నుక్కడ్ నాటక్, బైక్ స్టంట్లతో అదరగొట్టే ప్రదర్శనలు ఇవ్వగా చివరి రోజు ఆదివారం వేలాది మంది విద్యార్థుల సందడితో వసంతోత్సవ వేడుక ఉత్సాహంగా ముగిసింది. కార్యక్రమానికి వరంగల్ సీపీ తరుణ్‌జోషి, ప్రముఖులు హాజరుకాగా స్ప్రింగ్‌స్ప్రీని విజయవంతం చేసిన విద్యార్థి బృందాలను డైరెక్టర్ ఎన్వీ రమణారావు అభినందించారు.

- నయీంనగర్, ఏప్రిల్ 10

Date : 11/04/2022 EditionName : HANUMAKONDA PageNo : Page 01

ఈనాడు
epaper.eenadu.net



నిట్.. అదిరేట్టు!

- న్యూస్‌టుడే, నిట్ క్యాంపస్

దుమ్మురేపిన 'కేటీఎం స్టంట్ షో'..

కేటీఎం స్టంట్ షోలో బైక్ రైడర్లు దుమ్ము లేపారు. విన్యాసాలతో ఉర్రూతలూగించారు. యువతీ, యువకులను బైక్‌పై ఎక్కించుకుని రయ్ రయ్ మంటూ గాల్లోకి లేపారు. విన్యాసాలను విద్యార్థులు గంటన్నర పాటు రెప్పార్పకుండా తిలకించారు.

నిట్ వసంతోత్సవాలు అదిరిపోతున్నాయి. ప్రాజెక్టులు, పరిశోధనలతో తీరిక లేకుండా ఉండే విద్యార్థులు సందడి చేస్తున్నారు. బోలెడన్ని ఈవెంట్లు, ప్రదర్శనలు యువతను ఆకట్టుకున్నాయి. శనివారం రకరకాల పోటీలు నిర్వహించారు.

నోరు మెదపని భావం..

తెలుగు, ఆంగ్లం, హిందీ చిత్రాల పేర్లను చిట్టీల రూపంలో తయారు చేసి డబ్బాలో ఉంచుతారు. పోటీలో పాల్గొనే వారు చిట్టీ తీసుకుని చూస్తే అందులో సినిమా పేరు కనిపిస్తుంది. సహచర విద్యార్థుల ఎదురుగా నిలబడి నోరు విప్పకుండా సినిమా పేరు కనిపెట్టేలా నటనతో భావం చెప్పాలి. నాలుగు నిమిషాల నిడివిలో ఎవరు కనుగొంటారో వారే విజేతలు. నిట్ పిలింక్లబ్ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి.

● చదరంగం పోటీలు ఆసక్తికరంగా జరిగాయి.

నిట్‌తో పాటు వివిధ కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులు పోటాపోటీగా ఆడారు. నిట్ చెస్ ప్రియస్థా క్లబ్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. డబ్బులు వెచ్చించి ఆటలో పాల్గొనాలి.. గెలిస్తే వస్తాయి, ఓడితే డబ్బులు పోతాయి.

మట్టి పాత్రల తయారీ..

హనుమకొండలోని మెగదపల్లికి చెందిన పైడి పాల రాజేరుతో మట్టి కుండలు, పాత్రలు తయారు చేసే విధానంపై ఈవెంటు ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఎద్దబండి చక్రం తిప్పుతూ మట్టి పాత్రలు తయారు చేశారు.

బుల్లి కెమెరా.. బోలెడన్ని చిత్రాలు: చేతి మధ్యన వేలు పరిమాణం కలిగిన ఈ కెమెరా పేరు ఓస్మో. వేగంగా కదిలాడే చిత్రాలు, దృశ్యాలను 4కే టెక్నాలజీతో బంధిస్తుంది. రూ.20 వేలు వెచ్చించి ఈవెంట్ల కోసం తెప్పించామని నిట్ విద్యార్థి శశాంక్ పేర్కొన్నారు. దీని మెమోరీ కార్డు సామర్థ్యం 512 జీబీ వరకు వరకు చిత్రాలు బంధిస్తుందన్నారు.

యువత కేరింత..

శనివారం సాయంత్రం బ్రైమ్ స్క్వేర్ వద్ద హ్యూజన్ డ్యాన్స్ పేరుతో నిర్వహించిన మ్యూజికల్ ఈవెంట్‌లో సినీ గీతాలకు విద్యార్థులు స్టెప్పులు వేశారు. కూచిపూడి నృత్యం ఆకట్టుకుంది. రాత్రి క్రీడా మైదానంలో సన్‌బర్న్ సంస్థ ఆధ్వర్యంలో వచ్చిన ఆడిటెక్ బృందం డీజే పాటలతో ఉర్రూతలూగించింది. అండర్ గ్రౌండ్ అధారిటీ పేరుతో రాప్ సింగర్ ఈవీఆర్ బ్యాండ్ బృందం పాటలకు కేరింతలు పెట్టారు.

● క్రీడా మైదానం వద్ద శనివారం రాత్రి 11 గంటల ప్రాంతంలో ఓ విద్యార్థిని అస్వస్థతకు గురైంది. ఒళ్ళసారిగా వాంతులు కావడంతో వెంటనే అంబులెన్సులో అస్పత్రికి పంపించారు.

హాజరైన విద్యార్థులు

Date : 10/04/2022 EditionName : TELANGANA(HANUMAKONDA) PageNo : 01

THE HANS INDIA

NITW's Springspree gets underway

HANS NEWS SERVICE
HANUMAKONDA



THE Springspree, the prestigious event organised by the NITW, unfolded with a bang on Friday by Music Club performing "Open Air" event at the Times Square, engaging the audience to their music.

There were people on drums, guitar, violin etc capturing everyone with their musical skills.

There was a flash mob at Times Square by the dance team of college adding to the excitement of the fest. There were several events and attractions organised at SpringSpree. The spotlight events included Idol - singing competition, Voice of words - speaking and writing event, War of DJs - contest for aspiring DJs to show off their skills, GameDome - a video games competition for all the enthusiastic gamers and the Q-Factor General Quiz - open quiz competition.

Apart from these, clubs conducted events like Chess Fiesta, where chess players compete against each other, 4Pi, an interactive treasure hunt, Face Painting, Mad-Ads, a creative advertisement presentation, and a lot more. Attractions like Neon Cricket - cricket in the dark with neon lights and Food Fiesta - an all-you-can-eat food binging competition amused the participants.

The pro show for the night - Ram Miriyala and Sreerama Chandra stole the show. Ram Miryala, with his hit song DJ Tillu, and Sreerama Chandra, Indian Idol winner and respected in both Bollywood and Tollywood stole peoples heart and left them stunned.

09/04/2022 WARANGAL Pg 03

ABN ఆంధ్రజ్యోతి

నటుడిని కాకపోతే రౌడీ అయ్యేవాడిని..

నిట్ క్యాంపస్(కాజీపేట), ఏప్రిల్ 7: సినిమాల్లోకి రాకపోతే తాను రౌడీని అయ్యేవాడినేమోనని ప్రముఖ సినీనటుడు, రచయిత తనికెళ్ల భరణి అన్నారు. నగరంలోని ప్రతిష్ఠాత్మక నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)లో గురువారం రాత్రి స్ప్రింగ్ స్ప్రీ వేడుకలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. క్యాంపస్‌లోని అంబేద్కర్ లర్నింగ్ సెంటర్‌లో విద్యార్థులతో ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. సరదాగా, చలోక్తులతో సాగిన ఈ కార్యక్రమంలో వివిధ నిట్ కళాశాలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సినిమాల్లోకి రాకపోతే ఏమయ్యేవారని ఒక విద్యార్థి అడిగిన ప్రశ్నకురౌడీని అయ్యేవాడినేమో అన్నారు. తాను అప్పుడు జీవించిన పరిస్థితులు ఆ విధంగా ఉన్నాయని గుర్తుకు తెచ్చుకున్నారు. 'సికింద్రాబాద్ చిలకలగూడలో రైల్వే క్వార్టర్స్‌లో ఉండేవాళ్లం. చదువుఅంతగా అబ్బలేదు. దోస్తులతో అల్లరిచిల్లరగా తిరిగేవాడిని. ఓ దోస్త్ చెల్లెలిని ఒక జులాయి ఏదో అంటే పోయి చితకబాది వచ్చినం. నాటకాలంటే పిచ్చి ఉండేది. అటువంటి పరిస్థితుల్లో హాస్యనటుడు రాళ్లవల్లి పరిచయం అయ్యారు. ఆయన ప్రోత్సాహంతో సినిమాల్లోకి ప్రవేశించాను. సినిమాల్లో నటిస్తూనే రచయితగా ఎదిగాను. అనేక సినిమాలకు మాటలు రాశాను..'అని అన్నారు. కాగా, మిథునం చిత్రం గురించి ఓ విద్యార్థి అడిగిన ప్రశ్నకు భరణి సమాధానం ఇచ్చారు. మానవ సంబంధాలను, ముఖ్యంగా భార్యాభర్తల మధ్య ఉండాల్సిన అనుబంధం, జీవన విధానం గురించి సున్నితంగా చెప్పే మంచి సినిమా అన్నారు. భారతీయులు 50-60 ఏళ్ల తర్వాత ఇక జీవితమే లేదనుకుంటారు కానీ అమెరికా లాంటి దేశాల్లో అసలు జీవితం అప్పుడే మొదలు పెడతారన్నారు. మిథునం సినిమాల్లో ఇదే తాను చెప్పిందన్నారు.



సినీ నటుడు, రచయిత తనికెళ్ల భరణి ▸▸ నిట్‌లో విద్యార్థులతో ముఖాముఖి

నిట్‌లో స్ప్రింగ్ స్ప్రీ ప్రారంభ కార్యక్రమంలో విద్యార్థులతో మాట్లాడుతున్న సినీ నటుడు తనికెళ్ల భరణి

ఇప్పటి వరకు ఇంకా మీరు చేయని పాత్ర ఏమైనా ఉందా ? అన్న ప్రశ్నకు సమాధానం ఇస్తూ శకుని పాత్ర చేయాలని ఉందన్నారు. థియేటర్స్ ఆర్ట్స్‌కు ఆదరణ తగ్గుతుండడాన్ని ఓ విద్యార్థి భరణి దృష్టికి తీసుకురాగా సమాజంలో చైతన్యాన్ని తీసుకురాగలిగేది నిజంగా నాటకాలే అన్నారు. మన దేశంలో థియేటర్ ఆర్ట్స్‌కు అంత ఆదరణ లేకపోవచ్చు. కానీ విదేశాల్లో విశేషంగా ఉందన్నారు. తాను రాసిన నాటకాల్లో కొన్ని అమెరికా, లండన్‌లో ప్రదర్శించినప్పుడు అక్కడి ప్రజలు లక్షల రూపాయలు వెచ్చించి టికెట్లుకొని మరీ చూశారని తెలిపారు.

యువత జీవన విధానం ఎలా ఉండాలన్న మరో ప్రశ్నకు ఆయన సమాధానం ఇస్తూ ఎవరి జీవితం వారి చేతుల్లోనే ఉంటుంది. అది వారి శైలిని బట్టి తీర్చుదిద్దబడుతుంది. ఓ 40 రోజులు తెల్లవారుజామున 4 గంటలకే లేవడం అలవాటు చేసుకోండి. జీవితంలో ఎంతో మార్పు కనిపిస్తుంది. సమయం మిగులుతుందన్నారు. ఎంతో చేయగలిగే శక్తి వస్తుందన్నారు. ఏది చేయాలన్నా సమయం లేదనడం సరికాదన్నారు.

శివ సినిమాలో అవకాశం ఎలా వచ్చిందన్న ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఇది విద్యార్థులకు సంబంధించిన సినిమా కనుక జైలాగులు సిల్లీగా ఉంటాయనుకొని అలాగే రాశానన్నారు. దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ సీరియస్‌గా రాయమన్నాడు. అప్పుడు అనుకున్నా విద్యార్థుల నేపథ్యంతో కూడిన సినిమాలో సీరియస్ ఏమిటీ ఈ సినిమా నడవదు అనుకున్నా.. కానీ అద్భుతం జరిగింది. శివ సినిమా అప్పటి వరకు ఉన్న సినిమా ట్రెండ్‌నే మార్చేసింది. శివాదాదకుడైన భరణి శివతత్వం గురించి సరళంగా, హృద్యంగా వివరించారు. ఎంత మోసగాడివయ్యా శివా అంటూ పాటను అందుకున్నారు. సుమారు గంట పాటు సాగిన ఈ ముఖాముఖి కార్యక్రమం విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నది.

ఈ కార్యక్రమంలో నిట్ డైరెక్టర్ ఎన్‌వీ రమణారావు మాట్లాడుతూ.. స్ప్రింగ్ స్ప్రీ వేడుకలు విద్యార్థుల్లో నూతనోత్తేజాన్ని, సృజనాత్మకతను నింపగలవన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ ప్రొఫెసర్ పులి రవికుమార్, స్ప్రింగ్ స్ప్రీ అడ్వయిజర్ ప్రొఫెసర్ వేణు వినోద్ పాల్గొన్నారు. అనంతరం నిట్ మ్యూజిక్ క్లబ్ ప్రదర్శన విద్యార్థులను ఉర్రూతలూగించింది. హిందీ, ఇంగ్లీష్, తెలుగు భాషల్లో క్లబ్ సభ్యులు పాడిన పలు హిట్ సాంగ్స్‌కు విద్యార్థులు చిందులేశారు. అంతకు ముందు నిట్ పూర్వవిద్యార్థి, ప్రస్తుతం అమెరికాలో స్థిరపడిన సోహెల్ రాక్ బ్యాండ్ మ్యూజిక్ విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నది. జగేల్‌మనే విద్యుత్‌దీపాల మధ్య క్యాంపస్ తళుకులీనింది. విద్యార్థుల కేరింతలతో హోరెత్తింది.

Date : 08/04/2022 EditionName : Warangal PageNo : 7





స్ప్రింగ్ స్ప్రీ జోష్

వరంగల్ నిట్ లో రెండో రోజు స్ప్రింగ్ స్ప్రీ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈవెంట్‌లో భాగంగా శనివారం బైక్ స్టంట్స్ నిర్వహించారు. హైదరాబాద్ కు చెందిన స్పెషల్ టీం బైకులపై విన్యాసాలు చేసింది. అలాగే రాత్రి సమయంలో గోవాకు చెందిన సన్ బర్న్ టీం డీజే పాటలతో హోరెత్తించింది. డీజే పాటలకు నిట్ స్టూడెంట్లు డాన్సులు చేస్తూ ఎంజాయ్ చేశారు. అంతకుముందు నిట్ ఆవరణలో విద్యార్థులు కుండలు తయారు చేశారు. పలు రకాల గేమ్స్ నిర్వహించి, విన్నర్లను ప్రకటించారు. నేడు చిత్రకళ, కామిక్ ఎగ్జిబిషన్, ఫొటో బూత్, వియాన్ క్రికెట్, ఫన్ అడ్డా తదితర ఈవెంట్లు నిర్వహించనున్నారు. రాత్రి బాలీవుడ్ సింగర్ దర్శన్ రావల్ రానున్నారు.

- కాజేపేట, వెలుగు





ఈనాడు
epaper.eenadu.net

ఆకాశమే హద్దు..



ఫేస్ పెయింటింగ్ వేస్తున్న విద్యార్థిని



ఏకరూప దుస్తులతో సందడి చేస్తున్న విద్యార్థులు

వరంగల్ జాతీయ సాంకేతిక విద్యా సంస్థ (నిట్)లో స్ప్రింగ్ స్ప్రీ - 2022 ఉత్సవాలు శుక్రవారం నుంచి అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. కళాశాల ప్రాంగణంలో ఈవెంట్లు, ప్రదర్శనలు నిర్వహించారు. పలు రాష్ట్రాల నుంచి వచ్చిన ఇంజినీరింగ్, ఐటీ విద్యార్థుల సందడి నెలకొంది.

వివరాలు 10లో..

Date : 09/04/2022 EditionName : TELANGANA(HANUMAKONDA) PageNo : 01

8 | హనుమకొండ
శనివారం 9 ఏప్రిల్ 2022
జిల్లా వార్తలు
ON

ఆరంభం అదరహో..

- నిట్‌లో అట్టహాసంగా ప్రారంభమైన స్ప్రింగ్ ఫ్రీ
- వసంతోత్సవానికి భారీగా తరలివచ్చిన విద్యార్థులు
- ఆకట్టుకున్న ఈవెంట్లు, సాంస్కృతిక కార్యక్రమాలు
- నేడు కేటీఏం బైక్ స్టంట్స్, అండర్ గ్రౌండ్ అధారిటీ బ్యాండ్, సన్‌బార్ డీజే ఆస్క్ బృందాల సందడి



పాట పాడుతూ స్టేప్ వేస్తున్న డీజే టిల్లు ఫేం రామ్ మిరియాల



నిట్‌లో కేరింతలు కొడుతున్న విద్యార్థులు

నయీంనగర్, ఏప్రిల్ 8 : నిట్ వరంగల్‌లో స్ప్రింగ్ ఫ్రీ-2022 శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమైంది. దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద సాంస్కృతిక మహోత్సవాన్ని రెండు సంవత్సరాల తర్వాత సృష్టి అనే ఇతివృత్తంతో స్టూడెంట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించేందుకు, పాల్గొనేందుకు దేశంలోని ప్రసిద్ధిగాంచిన ఇంజినీరింగ్ కళాశాలలు, ఐఐటీల నుంచి సుమారు రెండు వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు ఈవెంట్లను ప్రదర్శించి ప్రతిభ చాటుకున్నారు. ఇతరులకు మెసేజ్ చూపెట్టడం, హ్యాండ్ ప్రింట్, మట్టి కుండల తయారీ, నుక్కడ్ నాటక్ బై, ఫేస్ పెయింటింగ్, రాత్రి సమయంలో రామ్ మిరియాల (డీజే టిల్లు సినిమా గాయకుడు), బిగ్‌బాస్ కంటెస్టెంట్ శ్రీరామచంద్ర ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. వీటితోపాటు ఫ్లాష్ మాబ్, ఐడల్ - సింగింగ్ కాంపిటీషన్, వాయిస్ ఆఫ్ వర్డ్స్ - స్పీకింగ్ అండ్ రైటింగ్ ఈవెంట్, వార్ ఆఫ్ డీజేస్, గేమ్ షోమ్, క్యూ -ఫ్యాక్టర్ ఇనరల్ క్విజ్, ఓపెన్ క్విజ్, చెస్, ఇంటరాక్టివ్ బ్రెజ్ హంట్, మ్యాడ్-యాడ్స్, క్రియేటివ్ ఆడ్వర్టైజ్‌మెంట్ ప్రదర్శన, నియాన్ క్రైజ్, ఫుడ్ ఫియస్టా, ఫుడ్ బింగింగ్ పోటీలు నిర్వహించారు. దీంతో నిట్‌లో పండుగ వాతావరణం నెలకొంది.

మెసేజ్ ఇతరులకు చూపెట్టడం..

నిట్‌లో ఒక పోట బోర్డును ఏర్పాటు చేశారు. అక్కడ విద్యార్థుల వారికి నచ్చింది రాసి ఆ బోర్డుపై అతికించాలి. అది ఇతర విద్యార్థులు చదువుతారు. దీంతో వారిలో ఉన్న భావాలు ఇతరులకు చెప్పేందుకు బోర్డు ఉపయోగపడుతుంది.



బోర్డుపై పేపర్లను అతికిస్తున్న విద్యార్థిని

ఫేస్ పెయింటింగ్

ఫేస్ పెయింటింగ్ కోసం విద్యార్థులు పోటీపడ్డారు. కొందరు రాక్షసుడి పెయింటింగ్, స్పైడర్ మ్యాన్ పెయింటింగ్ వేసుకుని మైదానంలో సందడి చేశారు. దక్షిణ, ఉత్తర భారతదేశం నుంచి 60 మంది టిప్టాప్ పోటీల్లో పాల్గొన్నారు. వీరిలో గెలుపొందిన వారికి చివరి రోజు నగదు బహుమతి అందజేస్తారు.



ఫేస్ పెయింటింగ్ వేసుకున్న విద్యార్థినులు

హ్యాండ్ ప్రింట్..

రంగులు రాసుకున్న విద్యార్థులు తమ చేతులతో బోర్డుపై అచ్చు వేస్తారు. పెన్నుతో ఒక సంతకం చేసి, కింద ఒక సందేశం రాస్తారు. మరో విద్యార్థి ఇలానే చేయడంతో దీంతో మీరు ఒంటరి కాదు ఒకరికి ఒకరం తోడుగా ఉంటాం అనే సందేశం వచ్చే విధంగా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.



బోర్డుపై సంతకం చేస్తున్న విద్యార్థులు



ఫొటోఫ్రేమ్ వద్ద విద్యార్థిని

ఫొటో ఫ్రేమ్‌తో సెల్ఫీలు..

వసంతోత్సవాలకు హాజరైన విద్యార్థులు తమ అందాన్ని పదిరుచుకునేందుకు ఫొటోఫ్రేమ్‌తో సెల్ఫీలు ఏర్పాటు చేశారు. దీంతో విద్యార్థినులు తమ అందాలను ఫొటో ఫ్రేమ్ వద్ద తమ సెల్‌ఫోన్లలో బంధించారు.

తీరొక్క వంటలు

నిట్‌లో నిర్వహిస్తున్న స్ప్రింగ్ ఫ్రీకి వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు హాజరయ్యారు. వారి అభిరుచుల మేరకు ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేసి రుచి కరమైన వంటకాలను అందుబాటులో ఉంచారు. దీంతో విద్యార్థులు లొట్టలేసుకుంటూ వంటలను ఆరగించారు.



కుండను తయారు చేస్తున్న విద్యార్థిని

నిట్‌లో మట్టి కుండ తయారీ..

నిట్‌లో మట్టి కుండలను తయారు చేయడాన్ని విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. కుమ్మరిసారెను ఏర్పాటు చేసి అప్పుతూ చేతితో మట్టికుండను తయారు చేస్తారు. అచ్చు ఎంత బాగుందో కుండ తయారీ, ఎప్పుడు సినిమాల్లో చూసేవాళ్లం.. కానీ ఇప్పుడు స్వయంగా చూడడంతో విద్యార్థుల సంతోషానికి అవధులు లేకుండా పోయింది. ఎంత టెక్నాలజీ పెరిగినా కుమ్మరుగుపుతున్న చేతి వృత్తులను మనం కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని పలువురు విద్యార్థులు చర్చించుకున్నారు. స్వయంగా కుండను తయారు చేయడంగా ఆనందగా ఉందని కరీంనగర్‌లో టీటెక్ ఫైనలియర్ చదువుతున్న ఇనిత పేర్కొంది.

మాదకద్రవ్యాల విముక్తికి 'నుక్కడ్ నాటక్ బై' ప్రదర్శన

తమ పిల్లలు కళాశాలకు వెళ్లి బాగా చదువుతుని ఉన్నత స్థానంలో ఉండాలని తల్లిదండ్రులు ఎన్నో కలలు కంటారు. అయితే, చెడు స్నేహితులతో కలిసి కొంత మంది మాదక ద్రవ్యాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటారు. అయితే, అటువంటి విద్యార్థుల పరివర్తన కోసం 'హిందీ కల్చరల్' క్లబ్ వారు నుక్కడ్ నాటక్ బై అనే నాటకాన్ని ప్రదర్శించారు. 20 నిమిషాల్లో 20మంది విద్యార్థులు మాదక ద్రవ్యాల నుంచి ఏ విధంగా విముక్తి పొందాలో చక్కగా చూపించారు.


స్ప్రింగ్‌స్ప్రీకి విశేష స్పందన

నిట్‌లో నిర్వహిస్తున్న స్ప్రింగ్-ఫ్రీకి విశేష స్పందన లభిస్తోంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ విద్యార్థులు ఈవెంట్లు చేశారు. విద్యార్థుల్లో పోటీ పెంచేందుకు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో టీమ్లనాయక్, డీజే టిల్లు సినిమా గాయకుడు రామ్ మిర్యాల, బిగ్ బాస్ కంటెస్టెంట్, బాలీవుడ్, బాలీవుడ్ గాయకుల పాటలు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి. పాటలకు విద్యార్థులు స్టెప్పులు వేస్తూ ఎంజాయ్ చేశారు. కాగా, శనివారం కేటీఏం బైక్ స్టంట్స్, అండర్ గ్రౌండ్ అధారిటీ బ్యాండ్, సన్‌బార్ డీజే ఆస్క్ బృందాల ఈవెంట్లు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

ABN ఆంధ్రజ్యోతి

జోరుగా... హుషారుగా..

- నిట్‌లో ఘనంగా స్ప్రింగ్ స్ప్రీ వేడుకలు షురూ
- వివిధ ఈవెంట్లలో ప్రతిభ చాటుతున్న విద్యార్థులు
- తరలివచ్చిన విద్యార్థులతో క్యాంపస్ కలర్‌ఫుల్
- దుమ్మురేపిన రామ్ మిర్యాల, శ్రీరామచంద్ర మ్యూజికల్ షో
- క్రేజీ పాటలకు చిందేసిన విద్యార్థులు



పాటలీ మేకింగ్‌లో విద్యార్థిని



పాట పాడుతున్న రామ్ మిరియాల



పాట పాడుతున్న శ్రీరామచంద్ర

హనుమకొండ, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ప్రతిష్ఠాత్మక నిట్ (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ)లో స్ప్రింగ్ స్ప్రీ వేడుకలు శుక్రవారం ఉత్సాహంగా మొదలయ్యాయి. వరంగల్ నిట్ కళాశాలతో పాటు దేశంలోని వివిధ నిట్, ఐఐటీ ల కు చెందిన విద్యార్థులు పలు ఈవెంట్లలో ఉత్సా హంగా పాల్గొన్నారు. స్పాట్‌లైట్, ఔ ట్‌డోర్, ఇండోర్ ఈవెంట్లు, వ్యాసరచన, వక్తృత్వ, పాటల పోటీల్లో నువ్వా నేనా అన్న చందంగా పోటీ పడ్డారు.





ఫేస్ పెయింటింగ్ పోటీలో విద్యార్థులు

ఇక రాత్రి టాలీవుడ్ సంగీత దర్శకుడు, సింగర్ రామ్ మిరియాల, ఇండియన్ ఐడల్ విజేత శ్రీరామచంద్రల షో ఉర్రూతలూ గించింది.

స్ప్రింగ్ స్ప్రీ అంటేనే సంగీత, సాహిత్య, సృజనాత్మకతకు అద్దంపట్టే కార్యక్రమం. విద్యార్థులకు వినోదం పంచడంతో పాటు పోటీతత్వం పెంచడం దీని ఉద్దేశం. రెండేళ్ల విరామం తర్వాత నిర్వహిస్తున్నందు వల్ల విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో పాల్గొంటు న్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యార్థుల మేధస్సుకు పదును పెట్టే, వారి సృజనాత్మక శక్తిని మదింపువేసే పలు ఈవెంట్లు, పోటీలను నిర్వ హించారు. వీటిలో పాల్గొనేందుకు వివిధ రాష్ట్రాల నిటియన్లు పోటీ పడ్డారు. చూడడానికి విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఎగబడ్డారు. స్పాట్ లైట్ పోటీల్లో ఐడల్, వాయిస్ ఆఫ్ వర్త్ (వక్తృత్వం, వ్యాసరచనతో సహా), వార్ ఆఫ్ డీజేస్, గేమ్ డోమ్ క్యూ ఫ్యాక్టర్ జనరల్ క్విజ్ (ఓపెన్ క్విజ్) పోటీలు నువ్వానేనా అన్న రీతిలో ఉత్సా హంగా సాగాయి. వీటితో పాటు క్లబ్ ఈవెంట్లు కూడా విశేషంగా ఆకట్టు కున్నాయి. చెస్‌ఫియస్టా, ఫోర్‌ప్లై, ఫేస్ పెయింటింగ్, మ్యాడ్ యాడ్స్, నియాన్ క్రికెట్ ఫుడ్ హంటింగ్ తదితర పోటీలు విద్యార్థులకు వినోదంతో పాటు విజ్ఞా నాన్ని పంచాయి. రాత్రి 9 గంటల తర్వాత జరిగిన ఫ్రోషోస్ విద్యార్థులను ఉర్రూతలూ గించాయి.

దీనితో పాటు చెస్ ఫియస్టా, గెస్ ద ట్రాక్, 4పీఐ, ఆర్కేజ్ డాన్, ఆమాంగ్ నిటియా న్స్, డంబ్ చరేడ్స్, ఐపీఎల్ యాక్షన్, మ్యూజి కల్ హంట్, పాప్ డార్ట్, డ్యుయోక్స్ జ్యుయేక్స్, హంగర్ గేమ్స్, మినట్ టు విన్ తదితర పోటీలు కూడా ఉత్కంఠ భరితంగా సాగాయి. మ్యాడ్ యాడ్స్, పాటరీ మేకింగ్, ఆస్ట్రో హంట్, ఫైండ్ ది స్కామ్, మర్డర్ మేహం, ఫుడ్ హంట్, పేస్ పేయింటింగ్ ఈవెంట్లు ఉత్సాహంగా జరిగాయి.

వీటితో పాటు నిట్ క్యాంపస్‌లోని లైబ్రరీకి ఎదురుగా నిట్ మేళాను నిర్వహించారు.



మ్యూజికల్ షోను సెల్‌ఫోన్‌లో బంధిస్తున్న విద్యార్థులు

స్పాట్‌లైట్స్ ఈవెంట్లలో భాగంగా ఐడల్, వాయిస్ ఆఫ్ వర్త్, గేమ్ డోమ్, ఆట్రాక్షన్స్‌లో రెట్రో ఒలంపిక్స్, నియాన్ క్రికెట్, ఫుట్సల్, ఎస్కేపడే, ఫన్ అడ్డా తదితర ఈవెంట్లు పోటాపోటీగా సాగాయి. మధ్యాహ్నం 2 గంటల నుంచి 6 గంటల వరకు ఐడల్ సెమి ఫైనల్స్, క్యూ ఫ్యాక్టర్, కామిక్ ఎగ్జిబిషన్ లీవ్ యువర్ ప్లాబ్లమ్స్ కార్యక్రమాలను కూడా నిర్వహించారు. స్ప్రింగ్ స్ప్రీలో పాల్గొంటున్న విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపేందుకు నిట్ క్యాంపస్ కళాశాల డ్యాన్స్ టీమ్ ఫ్లాష్‌మా బ్‌ను ప్రదర్శించింది. నియాన్ క్రికెట్ ఈవెం ట్‌లో నియాన్ లైట్లతో చీకటిలో క్రికెట్ ఆడారు.

దద్దరిల్లిన ఫ్రో షో

స్ప్రింగ్ స్ప్రీలో భాగంగా రామ్ మిరి యాల, శ్రీరామచంద్ర మ్యూజికల్ నైట్ షో దుమ్ము రేపింది. వారు తమ ప్రదర్శనతో అందరి మనసులను దోచుకున్నారు. రామ్ మిరియాల తన హిట్ పాట డీజే టిల్లుతో విద్యార్థులను చిందులేయించారు. శ్రీరామ చంద్ర బాలీవుడ్, టాలీవుడ్ రెండింటి లోనూ పాటలు పాడి విద్యార్థుల మనసు లను దోచుకున్నారు. జిగేల్‌మనే విద్యుత్ దీపాల మధ్య ఫ్రో షో సుమారు 3 గంటల పాటు అలరించింది. రాత్రి పొద్దు పోయే వరకు సాగిన ఈ సంగీత కార్యక్ర మాన్ని తిలకించేందుకు వచ్చిన వారితో క్యాంపస్ ఆవరణ కిటకిటలాడింది.

Date : 09/04/2022 EditionName : Warangal PageNo : 5

సంస్కృతీ సంప్రదాయాల వేదిక నిట్

- సినీ నటుడు తనికెళ్ల భరణి
- జ్యోతి ప్రజ్వలన చేసి స్ప్రింగ్‌స్ప్రీ-22 ప్రారంభం



విద్యార్థులతో జరిగిన ముఖాముఖిలో మాట్లాడుతున్న తనికెళ్ల భరణి

కాజీపేట అర్బన్: సంస్కృతీ సంప్రదాయాలకు వేదికగా నిట్ వరంగల్ నిలుస్తూ కల్చరల్ ఫెస్ట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని సినీ నటుడు తనికెళ్ల భరణి అన్నారు. కాజీపేటలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(నిట్)లోని అంబేడ్కర్ లర్నింగ్ సెంటర్ ఆడిటోరియంలో గురువారం స్ప్రింగ్‌స్ప్రీ-22ను సినీ నటుడు తనికెళ్ల భరణి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. విద్యార్థులతో సరదాగా ముచ్చటించారు. విద్యార్థుల ప్రశ్నలకు సమాధానమిచ్చారు. కార్యక్రమంలో నిట్ డైరెక్టర్ ఎన్వీ.రమణారావు, డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ పులి రవికుమార్, ప్రొఫెసర్ వేణు వినోద్, స్టూడెంట్ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

'సృష్టి'కి సకలం సిద్ధం

కాజీపేటలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(నిట్)లో శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు కల్చరల్ ఫెస్ట్ స్ప్రింగ్‌స్ప్రీ-22ను విద్యార్థులే నిర్వాహకులుగా నిర్వహించనున్నారు. ఈ ఏడాది కోవిడ్ 19 కరోనా నేపథ్యంలో కోల్పోయిన సృష్టిని తిరిగి సృష్టించేందుకు స్ప్రింగ్‌స్ప్రీ-22కు సృష్టిగా నామకరణం చేశారు.

తొలిరోజు స్ప్రింగ్‌స్ప్రీ-22లో ఇలా..

తొలి రోజు శుక్రవారం ఈవెంట్స్ పేరిట ఐపీఎల్ యాక్షన్, మ్యూజికల్ హంట్, పాటరీ మేకింగ్(కుండల తయారీ), ఫేస్ పెయింటింగ్‌లు ఉంటాయి. ఫుడ్ హంట్ పేరిట విద్యార్థులే మాస్టర్ చెఫ్స్‌గా 'ఆహా ఏమి రుచి' అనేలా వంటకాలను అందిస్తారు. రాత్రి సినీ నేపథ్య గాయకులు రామ్ మిరియాల, శ్రీరాంచంద్ర తమ గాత్రంతో ఉర్రూతలూగించనున్నారు.



గిటార్ ప్లే చేస్తున్న విద్యార్థులు

విద్యార్థులతో తనికెళ్ల ముఖాముఖి

మిథునానికి దర్శకత్వ ఆలోచన ఎలా వచ్చింది?

నాటక రంగం నుంచి వచ్చిన నేను ఏకపాత్రాభినయం చేసేవాణ్ణి. 1970లో నేను, నా స్నేహితుడు కలిసి 'కొక్కొరకో' నాటకం వేశాం. ఇది ఎంతో ఆదరణ పొందింది. దాని ఆధారంగా బాలసుబ్రహ్మణ్యం, లక్ష్మి రెండు పాత్రలతో మిథునం తీశా. మాది మధ్యతరగతి కుటుంబం. నా తండ్రి పాత్రను మిథునంలో చిత్రీకరించా.

మీ డ్రీమ్ రోల్?

నా డ్రీమ్ రోల్ మహా భారతంలో శకుని పాత్ర.. చాలా నెగెటివ్ టచ్ ఉంటుంది.

నాటక రంగం యువతకు ఎలా ఉపయోగపడుతుంది?

నాటక రంగం యువతకు క్రమశిక్షణను నేర్పిస్తుంది. నాటక రంగాన్ని రక్షించేందుకు హైదరాబాద్‌లో థియేటర్ హోమ్‌ను ప్రారంభించారు.

మీరు యాక్టర్ కాకపోతే..

నేను యాక్టర్ కాకపోతే గూండా అయ్యేవాణ్ణి. రాళ్లపల్లి ప్రోత్సాహంతోనే నాటక రంగం నుంచి సినీరంగంవైపు అడుగులు వేశా.

ఓరుగల్లుతో ఆత్మీయ అనుబంధం

- యునెస్కో గుర్తింపుపై మూడేళ్ల క్రితమే దాస్యంతో చర్చించా..
- 'సాక్షి'తో సినీనటుడు తనికెళ్ల భరణి

కాజీపేట అర్బన్: ఓరుగల్లుతో నా అనుబంధం మరువలేనిది అని సినీ నటుడు, రచయిత, దర్శకుడు తనికెళ్లభరణి తెలిపారు. నిట్ వరంగల్ క్యాంపస్‌లో నిర్వహిస్తున్న కల్చరల్ ఫెస్ట్ స్ప్రింగ్‌స్ప్రీ-22 ప్రారంభోత్సవానికి నిట్ క్యాంపస్‌కు వచ్చిన సందర్భంగా 'సాక్షి'తో ప్రత్యేకంగా మాట్లాడారు.

రామప్ప గురించి మూడేళ్ల క్రితమే..

రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు వస్తే బాగుండు అని మూడేళ్ల క్రితం నగరానికి వచ్చినప్పుడు ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్, నేను చర్చించుకున్నాం. రామప్పకు యునెస్కో గుర్తింపు రావడం ఆనందంగా ఉంది.

మరోసారి తోట రాముడిలా..

యమలీల సినిమాలో ఎంతో పాపులరైన నా పాత్ర తోట రాముడు. ఈ పాత్ర మాదిరిగా త్వరలో రాబోతున్న సర్కారు వారి పాట సినిమాలో కనిపించనున్నాను.

తెలంగాణ భాషకు బీజం

హీరో సుమన్, విజయశాంతి నటించిన మొండి మొగుడు పెంకి పెళ్లాం చిత్రంతో తెలంగాణ భాషకు బీజం పడింది. రాష్ట్ర ఏర్పాటు అనంతరం సినిమాల్లో తెలంగాణ భాషకు ప్రత్యేక గుర్తింపు లభించింది. సినిమాల్లో తెలంగాణ యాస, భాష మాట్లాడడం ప్రస్తుతం క్రేజ్.

నిట్ బాగుంది..

నిట్ క్యాంపస్ బాగుంది. ప్రపంచస్థాయిలో ప్రత్యేక గుర్తింపు సాధించిన నిట్‌కు చాలాసార్లు వచ్చా. ఇక్కడ విద్యనభ్యసించి హీరోగా రాణిస్తున్న కార్తీకేయతో మూడు సినిమాల్లో నటించా. నటనపై ఆసక్తి ఉన్న విద్యార్థులు సినీ రంగంవైపు అడుగేస్తే యువ హీరో, హీరోయిన్లుగా రాణించే అవకాశం ఉంది.

సాక్షి వరంగల్ Fri, 08 April 2022
https://epaper.sakshi.com/c/67317227

ఈనాడు
epaper.eenadu.net

ఈనాడు జిల్లా వార్తలు శనివారం ఏప్రిల్ 9, 2022



మోముపై రంగుల చిత్రాలు

ప్రధాన కార్యకలాపాల భవనం ముందు సాయంత్రం ఫేస్ పెయింటింగ్ పోటీలు జరిగాయి. యువతీ యువకులు ఒక రికొకరు ముఖాలపై చిత్రాలు గీసుకున్నారు. సందేశా త్మక చిత్రాలతో పాటు దేవతామూర్తులు, ప్రకృతి, జీవాలు ఆసక్తికరంగా మోముపై గీసుకుని ప్రాంగ ణంలో సందడి చేశారు.

అదిరే స్టెప్పులు.. అలరించిన గీతాలు





రామ్ మిర్యాల

నిట్ ప్రాంగణం శుక్రవారం సాయంత్రం డీజే పాటలతో దద్దరిల్లింది. విద్యార్థులు డీజే గీతాలు ఆలపిస్తూ నృత్యాలు చేశారు.. డ్రమ్స్, గిటార్, వాయిలెన్ తదితర వాయిద్యాలతో సంగీత నైపుణ్యం ప్రద ర్శించారు. ఫ్లాష్‌మాబ్ ద్వారా యువత స్టెప్పులతో అదరగొట్టారు. సినీ నేపథ్య గాయకులు రామ్ మిర్యాల, శ్రీరామ చంద్ర డీజే గీతాలు ఆలపిస్తుంటే విద్యార్థులు కేరింతలు కొట్టారు. నిట్ పూర్వ విద్యార్థి, సినీ నటుడు అభినవ్ సర్దార్ వేదికపై సందడి చేశారు. డీజే టిల్లు, హిందీ, తెలుగు సినిమా పాటలు పాడుతూ విద్యార్థుల్లో జోష్ నింపారు. అర్ధరాత్రి వరకు మ్యూజికల్ ఈవెంటు కొనసాగింది.

-న్యూస్‌టుడే, నిట్ క్యాంపస్



ఓపెన్ డీజేలో విద్యార్థుల నృత్యాలు





శ్రీరామ చంద్ర



నటుడు, నిట్ పూర్వవిద్యార్థి అభినవ్ సర్దార్

Date : 09/04/2022 EditionName : TELANGANA(HANUMAKONDA) PageNo : 02

నమస్తే తెలంగాణ

- చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌తో చర్చించా..
- వరంగల్‌కు రావడం రెండోసారి
- 'నమస్తే తెలంగాణ'తో తనికెళ్ల భరణి



రామప్పకు గుర్తింపు రావాలని ఆనాడే చెప్పాను

రామప్పకు యునెస్కో గుర్తింపు రావాలని ఆనాడే చెప్పాను.. ఈ విషయమై ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్‌తో ఎన్నోసార్లు చర్చించానని సినీ నటుడు తనికెళ్ల భరణి అన్నారు. నిట్ వరంగల్‌లో నిర్వహిస్తున్న వసంతో త్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కొద్దిసేపు 'నమస్తే తెలంగాణ'తో మాట్లా డారు. వరంగల్‌ను కాకతీయులు సూపర్‌గా పాలించారు. నిట్ వరంగల్‌లో చదివిన కార్తికేయతో మూడు సినిమాలు చేశాను. వరంగల్‌కు రావడం ఇది రెండోసారి. ప్రత్యేకంగా రామప్ప గురించి చాలా పద్యాలు రాశాను. నగరంలో వేయి స్తంభాలగుడితో పాటు అనేక ప్రఖ్యాతి గాంచిన కట్టడాలు ఉండడం చాలా సంతోషంగా ఉంది. మొండిమొగుడు పెంకి పెళ్లాం సినిమాలో తెలంగాణ యాసను ఉపయోగించాం. యాసను చాలా జాగ్రత్తగా మాట్లాడాలి.. తప్పులు లేకుండా చూసుకోవాలి.

నిట్‌లో చదువుకోవడం వరం

- విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి
- స్ప్రింగ్ స్ప్రీ ప్రారంభోత్సవంలో సినీ నటుడు తనికెళ్ల భరణి

నయీంనగర్, ఏప్రిల్ 7 : వరంగల్ అంటే చాలా ఇష్టం, ముఖ్యంగా కాకతీయులు పాలించిన ప్రాంతం కాబట్టి వరంగల్ అంటే ఇష్టపడని వారుండరు అని ప్రముఖ సినీ నటుడు తనికెళ్ల భరణి అన్నారు. నిట్‌లో రెండేళ్ల తర్వాత సృష్టి ఇతి వృత్తంతో స్ప్రింగ్ స్ప్రీ వేడు కలు నిర్వహిస్తున్నారు. గురువారం నిట్‌లో వసంతోత్స వాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా తనికెళ్ల భరణి వందేమాతరం గేయాన్ని ఆలపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిట్‌లో విద్యార్థులు చదువుకోవడం ఒక వరమని పేర్కొన్నారు. అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. ఇండియాలో 80 సంవత్సరాలు రాగానే జీవితం అయిపోందని నిరాశ చెంది ఉంటారని అది సరైందికాదని చెప్పారు. వేరే దేశాల్లో మాత్రం 80 దాటింది అంటే సంతోషంగా ఉంటున్నారని పేర్కొన్నారు. మొగుడు పెళ్లాం కొట్టుకుంటూ తిట్టుకుంటూ ఉన్నప్పుడే అపలైన సంతోషం వారి మధ్య ఉంటుందని వివరిం చారు. ఇప్పటి వరకు దాదాపు 800 సినిమాల వరకు చేశా



స్ప్రింగ్ స్ప్రీ-2022ను ప్రారంభిస్తున్న సినీ నటుడు తనికెళ్ల భరణి



వసంతోత్సవానికి హాజరైన విద్యార్థినులు

నని, తనకు శకుని వేషం అంటే ఎంతో ఇష్టం అని పేర్కొ న్నారు. అనంతరం పాటలు పాడారు. నిట్ డైరెక్టర్ ఎన్వీ రమణారావు మాట్లాడుతూ రెండేళ్ల విరామం తర్వాత ప్రారంభంకానున్న వసంతోత్సవం అందరికీ స్వాగతం పలుకుతుందని తెలిపారు. ప్రొఫెసర్ పులి రవికుమార్, ప్రొఫెసర్ వేణూమనోద్ స్ప్రింగ్ స్ప్రీ-2022 గురించి వరి చయ నోట్ ఇచ్చారు. నిట్‌లో శుక్రవారం ప్రారంభం కానున్న వసంతోత్సవం ఆదివారం ముగియనుంది. ఇందులో ప్రసిద్ధ కళాకారుల పాటలు, ఫ్యాషన్ పోటీలు ఉంటాయి. స్ప్రింగ్‌స్ప్రీలో భాగంగా విద్యార్థులు తమ ఆటపాటలతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకున్నారు. దీంతో నిట్‌లో సందడి నెలకొంది.



సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కళాకారులు

Date : 08/04/2022 EditionName : HANUMAKONDA PageNo : Page 08

ABN ఆంధ్రజ్యోతి


మ్యూజికల్ నైట్‌లో పాటలకు డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు


మ్యూజికల్ నైట్‌లో హిందీ పాటలు పాడుతున్న విద్యార్థులు

నిట్‌లో స్ప్రింగ్ స్ప్రీ జోష్

నగరంలోని ప్రతిష్ఠాత్మక నిట్ (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ)లో స్ప్రింగ్ స్ప్రీ సందడి మొదలైంది. సినీ నటుడు తనికెళ్ల భరణి వేడుకలను గురువారం రాత్రి వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు. నిట్ మ్యూజిక్ క్లబ్ ఆధ్వర్యంలో రాత్రి జరిగిన సంగీత, నృత్య కార్యక్రమాలు విద్యార్థులను ఉర్రూతలూగించాయి. స్ప్రింగ్ స్ప్రీలో భాగంగా శుక్రవారం నుంచి ఆది వారం వరకు సాంస్కృతిక, కళారంగాల్లో విద్యార్థులకు పోటీలు, వేడుకలను నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. వివిధ ఈవెంట్లలో పాల్గొనేందుకు దేశంలోని ఐఐటీలు, ఎన్‌ఐటీల నుంచి విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

- నిట్ క్యాంపస్(కాజీపేట)

నటుడిని కాకపోతే.. రౌడీ అయ్యేవాడిని..

- నటన, రచన రెండూ ఇష్టమే..
- సినీ నటుడు, రచయిత తనికెళ్ల భరణి
- నిట్‌లో విద్యార్థులతో ముఖాముఖి


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న తనికెళ్ల భరణి

Date : 08/04/2022 EditionName : Warangal PageNo : 5



ర్యాలీలో పాల్గొన్న నిట్ డైరెక్టర్ రమణారావు

మనిషి పుట్టుక ఒక వరం

నిట్ డైరెక్టర్ ఎన్వీ రమణారావు

నయీంనగర్, ఏప్రిల్ 3 : మనిషి పుట్టుక ఒక వరమని, దాన్ని నిండుగా జీవించగలగడం ఒక గమనమని, ప్రాణం విలువను తెలుసుకోవాలని నిట్ డైరెక్టర్ ఎన్వీ రమణారావు అన్నారు. అది వారం నిట్ వరంగల్ మెయిన్ గేట్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు స్ప్రింగ్‌స్ప్రీలో భాగంగా ఎన్ఎస్ఎస్ నిట్ వరంగల్ ఆధ్వర్యంలో యాంటీ మాసైడ్, యాంటీ డ్రగ్స్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాన్ని నిట్ రిజిస్ట్రార్ గోవర్ధన్‌రావుతో కలిసి రమణారావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యలకు మరణం పరిష్కారం కాదన్నారు. కార్యక్రమంలో స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ ప్రొఫెసర్ రవికుమార్, స్ప్రింగ్‌స్ప్రీ సమన్వయకర్త ప్రొఫెసర్ వేణు వినోద్, అధ్యాపక సలహాదారు శివ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈనాడు epaper.eenadu.net

సూర్యోదయానికి ముందే నిద్రలేవండి..


జ్యోతి వెలిగించి వేడుకలు ప్రారంభిస్తున్న తనికెళ్ల భరణి

జీవితంలో గొప్పవారు కావాలంటే ప్రతి రోజూ సూర్యోదయానికి, కనీసం 40 రోజుల పాటు నిద్ర లేచి చూడండి విజయాలు మీ సొంతమవుతాయి.. అంటూ సినీ నటుడు, రచయిత తనికెళ్ల భరణి విద్యార్థులకు స్ఫూర్తి దాయక సందేశమిచ్చారు. వసంతోత్సవాలను గురువారం సాయంత్రం జ్యోతి వెలిగించి లాంఛనంగా ప్రారంభించారు. విద్యార్థులు, అధ్యాపకుల కుటుంబాలతో ముఖాముఖీ ద్వారా ముచ్చటించారు. వారి సందేహాలను నివృత్తి చేశారు. తాను చదువులో వెన కబడి నటనవైపు వచ్చానని చెప్పారు. మేధావులకు సరైన అవకాశాలు రాకపోతే సమాజం నష్టపోతుందన్నారు. చిత్ర పరిశ్రమతో పాటు నాటక రంగాన్ని బతికించుకోవాలన్నారు. ప్రతి వ్యక్తి దైవచింతనతో జీవించాలన్నారు. పద్యాలు, భక్తి గీతాలు ఆలపించి ఆధ్యాత్మిక భావం పెంపొందించారు. నిట్ డైరెక్టర్ ఆచార్య రమణారావు మాట్లాడుతూ.. తనికెళ్ల భరణి ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషకరమన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య గోవర్ధన్‌రావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

Date : 08/04/2022 EditionName : TELANGANA (HANUMAKONDA) PageNo : 01

స్ప్రింగ్ స్ప్రీకి ఏర్పాట్లు పూర్తి

నిట్ డైరెక్టర్ ఎన్వీ రమణారావు


మాట్లాడుతున్న నిట్ డైరెక్టర్ ఎన్వీ రమణారావు

నయీంనగర్, ఏప్రిల్ 6 : నిట్ వరంగల్‌లో ఈనెల 8 నుంచి 10వ తేదీ వరకు జరుగనున్న స్ప్రింగ్ స్ప్రీకి అన్ని ఏర్పాట్లు చేసినట్లు డైరెక్టర్ ఎన్వీ రమణారావు బుధవారం తెలిపారు. గతంలో కంటే ఈ సంవత్సరం విద్యార్థులు ఎక్కువ మంది వచ్చే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. రెండు సంవత్సరాల అనంతరం నిర్వహిస్తున్న వసంతోత్సవానికి గురువారం సాయంత్రం నుంచి విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన కోరారు. ఈవెంట్ల సందర్భంగా పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు డైరెక్టర్ పేర్కొన్నారు. సాయంత్రం ప్రముఖ సినీ నటుడు తనికెళ్ల భరణి, డైరెక్టర్ రమణారావు, రిజిస్ట్రార్ గోవర్ధన్‌రావు, డీన్ రవికుమార్, ఫ్యాకల్టీ అడ్వైజర్ వేణూవినోద్ జ్యోతి ప్రజ్వలన చేసి స్ప్రింగ్‌స్ప్రీని ప్రారంభిస్తారని చెప్పారు.

ABN ఆంధ్రజ్యోతి

ఆయారే.. 'స్ప్రింగ్ స్ట్రీ

నిట్ క్యాంపస్(కాజీపేట), ఏప్రిల్ 6: నగరంలోని ప్రతిష్ఠాత్మక నిట్ (నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ)లో స్ప్రింగ్ స్ట్రీ వేడుకలకు రంగం సిద్ధమైంది. గురువారం సాయంత్రం సినీ నటుడు తనికెళ్ల భరణి వేడుకలను లాంఛనంగా ప్రారంభించనుండగా, శుక్రవారం నుంచి ఆదివారం వరకు వివిధ ఈవెంట్లలో పోటీలు జరగనున్నాయి. ఈ సారి 'సృష్టి' అనే థీమ్‌తో స్ప్రింగ్ స్ట్రీ వేడుకలను నిర్వహిస్తున్నారు. స్టూడెంట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఈనిర్వహించే ఈ వేడుకల్లో దేశవ్యాప్తంగా ఇంజనీరింగ్, ఐఐటీ కళాశాలల నుంచి విద్యార్థులు పాల్గొననున్నారు. 50కి పైగా ఈవెంట్ల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశారు. వివిధ ప్రాంతాలనుంచి వచ్చే విద్యార్థులకు ఉచిత భోజనం, వసతి సమకూర్చుతున్నారు. ప్రముఖ కళాకారులచే ప్రదర్శనలు ఏర్పాటుచేశారు.

నిట్‌లో ప్రతీ ఏటా స్ప్రింగ్ స్ట్రీ పేరుతో సాంస్కృతిక, కళారంగాల్లో విద్యార్థులకు పోటీలు, వేడుకలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. 2020లో స్ప్రింగ్ స్ట్రీ వేడుకలు తలపెట్టిన సమయంలోనే కరోనా మూలంగా లాక్‌డౌన్ విధించడంతో రద్దు చేశారు. 2021లో కూడా ఇదే పరిస్థితి పునరావృతమైంది. గత రెండేళ్లుగా విద్యార్థులు క్యాంపస్‌కు దూరంగా ఆన్‌లైన్‌లోనే విద్యనభ్యసించారు. కరోనా మహమ్మారి తగ్గుముఖం పట్టడంతో రెండేళ్ల తర్వాత స్ప్రింగ్ స్ట్రీ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. శుక్రవారం నుంచి ఆదివారం వరకు పలు అంశాల్లో పోటీలు నిర్వహించనున్నారు. ఈ సారి వేడుకల థీమ్‌గా 'సృష్టి' అనే పదాన్ని ఉపయోగించారు. దీనర్థం 'కొత్తఆలోచనలకు రూపకల్పన చేయడం, లేదా వదిలిపెట్టిన వాటిని కొనసాగించడం' అని నిర్వాహకులు తెలిపారు.





బుధవారం రాత్రి జరిగిన ఈవెంట్‌లో డ్యాన్సులు చేస్తున్న విద్యార్థులు

ప్రారంభించనున్న తనికెళ్ల భరణి

స్ప్రింగ్ స్ట్రీ వేడుకలు గురువారం సాయంత్రం నిట్ క్యాంపస్‌లోని అంబేద్కర్ లర్నింగ్ సెంటర్‌లో లాంఛనంగా ప్రారంభం కానున్నాయి. ప్రముఖ సినీ నటుడు, రచయిత తనికెళ్ల భరణి ముఖ్య అతిథిగా పాల్గొంటారు. గౌరవ అతిథులుగా నిట్ డైరెక్టర్ ఎన్‌వీ రమణారావు, రిజిస్ట్రార్ ఎస్. గోవర్ధన్ రావు, స్టూడెంట్స్ డీన్ వులిరవికుమార్, అడ్వయిజర్ ఎ. వేణువినోద్, స్టూడెంట్స్ కౌన్సిల్ కమిటీ బాధ్యులు పాల్గొంటారు. శుక్రవారం ఉదయం నుంచి వివిధ అంశాల్లో విద్యార్థులకు పోటీలు, ప్రముఖసిద్ధ కళాకారుల ప్రదర్శనలు ఉంటాయి.

8న రాత్రి సినీ గాయకుడు శ్రీరామ్‌చంద్ర, రామ్ మిరియాల ప్రో షో, డీజేల ప్రదర్శనలు నిర్వహించనున్నారు 9న బాలీవుడ్, టాలీవుడ్ ప్రముఖులచే ఆర్కెస్ట్రా కార్యక్రమాలు ఉంటాయి. దర్శన్ నావల్ సంగీత విభావరి, అల్యూర్ ఫ్యాషన్ షో ప్రత్యేక ఆకర్షణగా ఉంటుంది. రెండురోజుల ఈవెంట్లలో పాల్గొన్నవారికి బహుమతులు, ఫ్యాషన్‌షో, క్యాంపస్ విద్యార్థులతో డ్యాన్సులు తదితర కార్యక్రమాలు ఉంటాయి. లైబ్రరీ ఎదుట నిట్ మేళా ఏర్పాటు చేశారు. 10వ తేదీన ముగింపు కార్యక్రమాలు ఉంటాయి. కాగా, నిట్ ఆడిటోరియంలో రాత్రి జరిగిన డే అండ్ నైట్ కల్చరల్ ఈవెంట్‌లో విద్యార్థులు డ్యాన్స్‌లతో అదరగొట్టారు.

చాలెంజ్‌గా తీసుకున్నాం...



- ఎ.పూజిత కో ఆర్డినేటర్, స్ప్రింగ్ స్ట్రీ

గత రెండుళ్లుగా కరోనాతో ఈ ఉత్సవానికి దూరంగా ఉన్నాం. ఈ ఏడాది చాలా తక్కువ సమయంలో కార్యక్రమాలకు రూపకల్పన చేశాం. అయినా చాలెంజ్‌గా తీసుకున్నాం. ప్రోగ్రామ్‌ను విజయవంతం చేస్తాం. దేశవ్యాప్తంగా ఉన్న నిట్, ఐఐటీలకు సమాచారం ఇచ్చాం. ఐదు వేలమంది విద్యార్థులు ఈవెంట్స్‌కు హాజరుకానున్నారు. వారందరికీ వసతి ఏర్పాట్లు పూర్తి చేశాం. ప్రతీ ఈవెంట్స్ అనుకున్న సమయంలో నిర్వహిస్తాం.

తీపి గుర్తుగా మిగిలిపోవాలి..



- సాయిరోహిత్ కో ఆర్డినేటర్, స్ప్రింగ్ స్ట్రీ

ఈ సారి స్ప్రింగ్ స్ట్రీ వేడుకలు చాలా ప్రత్యేకం. రెండేళ్ల విరామం అనంతరం ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నాం. ఇదో తీపి గుర్తుగా నిలిచిపోయే విధంగా ప్రణాళిక రూపొందించాం. ఎక్కడ.. ఏ అవాంతరాలు రాకుండా అడ్మినిస్ట్రేషన్ విభాగం, ప్రొఫెసర్‌లు సహకరిస్తున్నారు. అంతా కలిసి సమన్వయంతో పనిచేస్తున్నాం. సక్సెస్ చేసి తీరుతాం.

Date : 07/04/2022 EditionName : Warangal PageNo : 8

సాక్షి
వరంగల్
మకొండ - వరంగల్)
గురువారం, 7, ఏప్రిల్, 2022

7

ఇఫ్తార్	సహర్
గురు 6:35	శుక్ర 4:42

రంజాన్ వేళలు

గరిష్ఠం/కనిష్ఠం
39.4° /24.6°

వాతావరణం
జిల్లాలో వాతావరణం ఉదయం ఆహ్లాదకరంగా ఉంటుంది. మధ్యాహ్నం ఎండ ఎక్కువగా ఉంటుంది. రాత్రి సమయంలో చలి తీవ్రత తక్కువగా ఉంటుంది.

'స్ప్రింగ్ స్ట్రీ-22'కు నిట్ సిద్ధం

- నేడు 'సృష్టి'ని ప్రారంభించనున్న సినీనటుడు తనికెళ్ల భరణి
- రేపటినుంచి మూడు రోజులపాటు కల్చరల్ ఫెస్ట్



సాంస్కృతిక కార్యక్రమాల రిహార్సల్స్ చూసేందుకు వచ్చిన విద్యార్థులు

కాజీపేట అర్బన్: కాజీపేటలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(నిట్)లో వసంతోత్సవానికి వేళయ్యింది. విద్యార్థులే నిర్వాహకులుగా మారి ఈ నెల 8, 9, 10 తేదీల్లో కల్చరల్ ఫెస్ట్ స్ప్రింగ్‌స్ట్రీ-22 నిర్వహించనున్నారు. ఈ కల్చరల్ ఫెస్టుకు 'సృష్టి'గా నామకరణం చేశారు. నిట్‌లోని అంబేద్కర్ లర్నింగ్ సెంటర్ ఆడిటోరియంలో గురువారం సాయంత్రం స్ప్రింగ్‌స్ట్రీ-22ను సినీ నటుడు, కవి, రచయిత తనికెళ్ల భరణి ప్రారంభించనున్నారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖిలో పాల్గొననున్నారు. మూడ్రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల విద్యార్థులు తమ సంస్కృతీసంప్రదాయాల ప్రదర్శనలు ఇస్తారు. వివిధ రకాల ఈవెంట్స్, పోటీలు, స్పాట్‌లైట్స్, ఆట్రాక్షన్స్, ప్రో షోలు, అల్యూర్ వంటి కార్యక్రమాలు అలరించనున్నాయి.

కార్యక్రమాలు ఇలా..

తొలిరోజు శుక్రవారం స్ప్రింగ్‌స్ట్రీలో వార్ ఆఫ్ డీజేస్, ప్రోషోలో సినీ నేపథ్య గాయకులు రామ్ మిరియాలా, శ్రీరాంచంద్ర పాల్గొనున్నారు. రెండో రోజు శనివారం వార్ ఆఫ్ డీజేలో అంతర్జాతీయ ప్రఖ్యాతి గాంచిన అండర్ గ్రౌండ్ అథారిటీ బ్యాండ్, సన్‌బర్న్ బృందాల డీజేతో ఉర్రూతలూగించనున్నారు. కల్చరల్‌ఫెస్ట్ చివరిరోజు ఆదివారం అల్యూర్ పేరిట ఏర్పాటు చేసిన ఫ్యాషన్‌షోలో దర్శన్ రావల్‌సింగ్ పాల్గొనున్నారు. ఈ మూడ్రోజుల కార్యక్రమంలో మాస్టర్ చెఫ్స్ వివిధ రకాల వంటకాలు చేయనున్నారు. బుధవారం రాత్రి రిహార్సల్స్ చేశారు.

రిహార్సల్స్ చేస్తున్న విద్యార్థినులు

సాక్షి Thu, 07 April 2022
https://epaper.sakshi.com/c/67296603

నిట్‌లో సాంస్కృతిక విభావరి



తిలకిస్తున్న విద్యార్థులు



సంగీత కచేరిలో స్వరగీతం ఆలపిస్తున్న విదుషి అమిత మురళి

వరంగల్ సాంస్కృతికం, న్యూస్‌టుడే: నిట్‌లో సోమవారం స్పిక్ మెకె ఆధ్వర్యంలో సాంస్కృతిక విభావరి నిర్వహించారు. సంచాలకుడు ఆచార్య ఎన్‌పీ. రమణారావు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కర్ణాటక్ ఓకలిస్ట్, ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ యువ పురస్కార గ్రహీత విదుషి అమిత మురళి బృందం ఆధ్వర్యంలో కచేరి నిర్వహించారు. గణేష స్థితితో సంగీత విభావరి మొదలైంది. ముత్తుస్వామి దీక్షితార్ రచించిన ఈశా మనోహరి స్వరగీతం ఆలపించారు. నటరాగం, వరాళిరాగంతో పలు స్వరగీతాలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. ఆర్‌కే.శ్రీరామ్‌కుమార్ వాయిలిన్, జయబాస్కర్ మృదంగ సహకారం అందించారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.గోవర్ధన్‌రావు, ప్రొఫెసర్లు జయకుమార్, కృష్ణానంద్, శ్రీనివాసరావు, విద్యార్థి సమన్వయకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థుల అవగాహన ర్యాలీ



నిట్ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం 'యాంటీ డ్రగ్, యాంటీ సుసైడ్ అంశాలపై ర్యాలీ నిర్వహించారు. నిట్ ప్రధాన ద్వారం నుంచి కలెక్టరేట్ వరకు విద్యార్థులు ఫ్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలతో ర్యాలీ చేపట్టారు. సంచాలకుడు ఆచార్య రమణారావు, పలువురు ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, నిట్ క్యాంపస్



డ్రగ్స్ వాడొద్దు.. సూసైడ్స్ చేసుకోవద్దు

డ్రగ్స్, సూసైడ్స్ నివారణపై వరంగల్ నిట్ స్టూడెంట్లు ఆదివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. 'స్ప్రింగ్ ఫ్రీ' ఉత్సవాల్లో భాగంగా యాంటీ డ్రగ్స్, యాంటీ సూసైడ్స్ పేరుతో నిట్ నుంచి హనుమకొండ కలెక్టరేట్ వరకు ర్యాలీ తీశారు. నిట్ డైరెక్టర్ ఎన్వీ రమణారావు జెండా ఊపి, ర్యాలీని ప్రారంభించగా సుమారు 120 మంది ఎన్ఎస్ఎస్ స్టూడెంట్లు పాల్గొన్నారు. మత్తుకు దూరంగా ఉండాలని, సమస్యలు ధైర్యంగా ఎదుర్కోవాలి తప్పా ఆత్మహత్యలు చేసుకోవద్దని సూచించారు.

- కాజీపేట, వెలుగు

ఈనాడు
epaper.eenadu.net

పుస్తకాల పంపిణీ



కాజీపేట టౌన్, న్యూస్‌టుడే: నిట్ అలుమిని ఆధ్వర్యంలో కాజీపేటలోని ప్రభుత్వ బాల బాలికల పాఠశాల పదో తరగతి 84 మంది విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలను సంచాలకులు ఆచార్య ఎన్‌వి.రమణారావు గురువారం అందజేశారు. సమయాన్ని వృథా చేయకుండా పరీక్షలకు సన్నద్ధం కావాలన్నారు. అసోసియేషన్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్, కార్యదర్శి వేణుగోపాల్, కోశాధికారి శ్రీనాథ్, సంయుక్త కార్యదర్శి ఆనంద్‌కిషోర్, రవికుమార్, సురేష్‌బాబు, వెంట్రాజు, ఆనందం, రంజిత్, శ్రీధర్ పాల్గొన్నారు.

Date : 08/04/2022 EditionName : TELANGANA(HANUMAKONDA) PageNo : 03

గ్రీన్ క్యాంపస్!

వావ్ మియావాకీ..
నిట్‌లో మినీ ఫారెస్ట్

- 2019లో శ్రీకారం.. 2 ఎకరాల్లో 4 వేల మొక్కలు
- హరితహారంలో రూ. 2 లక్షల ప్రోత్సాహకం
- ఆహ్లాదకర వాతావరణం ఉందంటున్న విద్యార్థులు

బహుళ అంతస్తులు. మిద్దెలు, మేడలు. గజం జాగా ఉన్నా.. సిమెంట్ పూత పూసేస్తున్నాం. అడ్డుగా ఉన్నాయని చెట్లను తెగనరుకుతున్నాం. ఈ తరుణంలో గ్రేటర్‌కు ఊపిరిలూదేందుకు నిట్‌లో చిట్టడవి రూపుదిద్దుకుంది. 'మియావాకీ ఫారెస్ట్' పేరుతో నిట్ క్యాంపస్‌లో మూడేళ్లుగా ఆకుపచ్చ యజ్ఞం జరుగుతోంది. తక్కువ స్థలంలో వేలాది మొక్కలకు ప్రాణ ప్రతిష్ట జరుగుతోంది. ఆ గ్రీన్ క్యాంపస్ ముచ్చట్లు ఈ వారం 'సాక్షి' సండే స్పెషల్. - కాజీపేట అర్బన్

Sunday Special


నిట్ క్యాంపస్‌లోని మియావాకీ ఫారెస్ట్

సాంకేతిక విద్యలో, క్యాంపస్ సెలక్షన్స్‌లో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)ది ప్రపంచంలోనే ప్రత్యేక స్థానం. ఓ వైపు సరికొత్త పరిశోధనలు, ఆవిష్కరణలు చేస్తూనే.. అంతరించిపోతున్న అడవులను పెంపొందించేందుకు నిట్‌లో మియావాకీ ఫారెస్ట్ పేరుతో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. 2019 ఆగష్టు 15న స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మియావాకీ ఫారెస్ట్‌ను ప్రారంభించారు. మియావాకీ ఫారెస్ట్‌లో తక్కువ స్థలంలో ఎక్కువ మొక్కలు నాటడం ప్రధాన ఉద్దేశం. అప్పటినుంచి ప్రతీ శనివారం నిట్ వరంగల్ క్యాంపస్‌లో రెండు ఎకరాల్లో అటవీశాఖ సాజన్యంతో నిట్ యాజమాన్యం, విద్యార్థులు మొక్కలు నాటడం ప్రారంభించారు. ఇప్పటి వరకు 4వేల మొక్కలు నాటి చిట్టడవిని రూపొందించారు.

ఎవరీ మియావాకీ!

జపాన్‌కు చెందిన వృక్ష శాస్త్రజ్ఞుడు అఖిరా మియావాకీ. ఆయన తక్కువ స్థలంలో ఎక్కువ మొక్కలను నాటి అడవిని సృష్టించి నూతన ఒరవడికి నాంది పలికారు. అఖిరా మియావాకీ స్ఫూర్తితో.. నిట్ క్యాంపస్‌లోని అంబేద్కర్ లర్నింగ్ సెంటర్ ఆడిటోరియం ఆవరణలో మొక్కలు నాటుతూ వస్తున్నారు. ప్రస్తుతం మినీ ఫారెస్ట్‌గా ఇది అవతరించింది.

ఆక్సిజన్ అందించే మొక్కలే ఎక్కువ!

నిట్ క్యాంపస్ 250 ఎకరాల్లో విస్తరించి ఉంది. నూతన భవనాల నిర్మాణంలో కొన్ని చెట్లను నరకడం అనివార్యమైంది. వాటి స్థానంలో వాతావరణ సమతుల్యానికి మియావాకీ ఫారెస్ట్‌ను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం క్యాంపస్ వేలాది మొక్కలతో ఆకుపచ్చందాల్ని అద్దుకుంది. కాగా మియావాకీ


మినీ ఫారెస్ట్‌లో చదువుకుంటున్న విద్యార్థులు


ఏపుగా ఎదిగిన మొక్కలు

ఫారెస్ట్‌లో భాగంగా వెదురు మొక్కలు, అల్ల నేరేడు, మోదుగు, జామాయిల్, జామ, వేప, రాగి చెట్లు, ఆక్సిజన్‌ను ఎక్కువగా విడుదల చేసే మొక్కలను నాటారు.

6 వేల మొక్కలే లక్ష్యం

మియావాకీ ఫారెస్ట్‌లో నాటిన మొక్కలను హరితహారంలో ఎంపిక చేసి నిట్ క్యాంపస్‌కు రూ.2 లక్షల ప్రోత్సాహకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందించింది. మరికొద్ది రోజుల్లో 6 వేల మొక్కలు నాటడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు నిట్ యాజమాన్యం తెలుపుతోంది.

ఆహ్లాదానికి చిరునామా..

నిట్ విద్యార్థులు మియావాకీ ఫారెస్ట్‌లో గడిపి రోజూ ఆహ్లాదాన్ని పొందుతున్నారు. విద్యార్థులు వాకింగ్ చేస్తూ, చెట్ల కింద చదువుకుంటూ పచ్చని ఒడిలో సేదతీరుతున్నారు.

వాతావరణ సమతుల్యానికి



వాతావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు విద్యార్థులకు ఆహ్లాదకర వాతావరణాన్ని అందించేందుకు మూడేళ్ల క్రితం మియావాకీ ఫారెస్ట్‌కు శ్రీకారం చుట్టాం. రెండెకరాల్లో ఫారెస్ట్‌ను ఏర్పాటు చేసి మొక్కలు నాటాం. భవిష్యత్‌లో క్యాంపస్‌లోని ఖాళీ స్థలాల్ని గుర్తించి మొక్కలు పెంచుతాం.

- ఎన్వీ.రమణారావు, నిట్ డైరెక్టర్

అడవిలో వెళ్లిన అనుభూతి



మియావాకీ ఫారెస్ట్‌లోకి వెళ్తే అడవిలోకి వెళ్లిన అనుభూతి కలుగుతోంది. మియావాకీ ద్వారా మొక్కల పెంపకం, సంరక్షణ గురించి తెలుసుకున్నాం. ఫారెస్ట్‌ను అభివృద్ధి చేసేలా జూనియర్లకు అవగాహన కల్పిస్తాం.

- విదీశ్‌రామ్, పీహెచ్‌డీ స్కాలర్

ఇంటి ఆవరణలో పెంచుతా..



తక్కువ స్థలంలో ఎక్కువ మొక్కలు నాటి మియావాకీ ఫారెస్ట్‌ను ఏర్పాటు చేసుకున్నట్లుగానే.. ఇంటి ఆవరణలోనూ మొక్కలు పెంచుకోవాలనే ఆలోచన వచ్చింది. వాతావరణ కాలుష్య సమస్యలకు చెక్ పెట్టేందుకు ఫారెస్ట్ ఏర్పాటు మంచి పరిష్కారం.

- వినోద్‌నాయక్, పీహెచ్‌డీ స్కాలర్

సాక్షి వరంగల్ సిటీ Sun, 03 April 2022
https://epaper.sakshi.com/c/67210059

ఈనాడు
epaper.eenadu.net

నిట్‌లో సాంస్కృతిక విభావరి



తిలకిస్తున్న విద్యార్థులు



సంగీత కచేరిలో స్వరగీతం ఆలపిస్తున్న విదుశి అమ్రిత మురళి

వరంగల్ సాంస్కృతికం, న్యూస్‌టుడే: నిట్‌లో సోమవారం స్ప్రిక్ మెకె ఆధ్వర్యంలో సాంస్కృతిక విభావరి నిర్వహించారు. సంచాలకుడు ఆచార్య ఎన్‌వీ. రమణారావు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కర్ణాటక్ ఓకలిస్ట్, ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ యువ పురస్కార గ్రహీత విదుశి అమ్రిత మురళి బృందం ఆధ్వర్యంలో కచేరి నిర్వహించారు. గణేష స్థితితో సంగీత విభావరి మొదలైంది. ముత్తుస్వామి దీక్షితార్ రచించిన ఈశా మనోహరి స్వరగీతం ఆలపించారు. నటరాగం, వరాశిరాగంతో పలు స్వరగీతాలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. ఆర్‌కే.శ్రీరామ్‌కుమార్ వాయిలిన్, జయచాస్కర్ మృదంగ సహకారం అందించారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.గోవర్ధన్‌రావు, ప్రొఫెసర్లు జయకుమార్, కృష్ణానంద్, శ్రీనివాసరావు, విద్యార్థి సమన్వయకర్తలు పాల్గొన్నారు.

Date : 05/04/2022 EditionName : TELANGANA
(HANUMAKONDA) PageNo : 01



డ్రగ్స్ వాడొద్దు.. సూసైడ్స్ చేసుకోవద్దు

డ్రగ్స్, సూసైడ్స్ నివారణపై వరంగల్ నిట్ స్టూడెంట్లు ఆదివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. 'స్ప్రింగ్ ఫ్రీ' ఉత్సవాల్లో భాగంగా యాంటీ డ్రగ్స్, యాంటీ సూసైడ్స్ పేరుతో నిట్ నుంచి హనుమకొండ కలెక్టరేట్ వరకు ర్యాలీ తీశారు. నిట్ డైరెక్టర్ ఎన్వీ రమణారావు జెండా ఊపి, ర్యాలీని ప్రారంభించగా సుమారు 120 మంది ఎన్ఎస్ఎస్ స్టూడెంట్లు పాల్గొన్నారు. మత్తుకు దూరంగా ఉండాలని, సమస్యలు ధైర్యంగా ఎదుర్కోవాలి తప్ప ఆత్మహత్యలు చేసుకోవద్దని సూచించారు.

- కాజీపేట, వెలుగు

రామప్పలో నిట్ విద్యార్థుల సందడి



దేవాలయం ఆవరణలో నిట్ ప్రొఫెసర్లు, విద్యార్థులు

వెంకటాపూర్(రామప్ప), మార్చి 27 : రామప్ప దేవాలయంలో వరంగల్ నిట్ విద్యార్థులు సందడి చేశారు. ఆదివారం వారాంత సెలవు కావడంతో సందర్శించారు. రామలింగేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చరిత్ర ఇతిహాసాలను విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. అనంతరం స్టూడెంట్స్ వెల్ఫేర్ డీన్ ప్రొఫెసర్ రవికుమార్, స్ప్రింగ్‌ఫ్రీ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ వేణువినోద్ మాట్లాడుతూ రామప్ప రామలింగేశ్వరస్వామి ఆలయానికి అంతర్జాతీయ గుర్తింపు రావడం సంతోషకరమన్నారు. యునెస్కో గుర్తింపు పొందడానికి నిట్ రిటైర్డ్ ప్రొఫెసర్ పాండురంగారావు, పూర్వ విద్యార్థులు ఎంతో కృషి చేశారని అన్నారు. ఆ తర్వాత నిట్ వరంగల్ అలుమ్నీ అసోసియేషన్ చాప్టర్ కాలెండర్‌ను ప్రొఫెసర్లు, విద్యార్థులు ఆవిష్కరించారు. ఆదివిధంగా దేవాలయ విశిష్టత, యునెస్కో గుర్తింపు, వివిధ అంశాలతో రూపొందించిన క్యాలెండర్లను దేవాలయ అధికారులు, అర్చకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిట్ ఏఓ భారత్ శ్రేష్ఠ్ భారత్ క్లబ్ ఇన్‌చార్జి డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రాధసుధా, అలుమ్నీ అసోసియేషన్ చాప్టర్ అధ్వర్యులు చంద్రగిరి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ ప్రొఫెసర్ కోలా ఆనంద్‌కిషోర్, ట్రెజరర్ ప్రొఫెసర్ ఎస్.శ్రీనాథ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు వినోద్, లోకనాయక్, జి.నరేందర్, స్టూడెంట్స్ కౌన్సిల్ ప్రతినిధి రాచమల్ల ప్రశాంత్, క్లబ్ విద్యార్థి ప్రతినిధులు యశోద, జీవన్, సాయిరెడ్డి, హరి పాల్గొన్నారు.

యాంటీ డ్రగ్ యాంటీ సూసైడ్ పై అవగాహన ర్యాలీ

కాజీపేట ఏప్రిల్ 3ప్రభ న్యూస్...జాతీయ సాంకేతిక విద్యాసంస్థ లో జాతీయ సేవా పథకం (ఎన్ ఎస్ ఎస్) నిట్ విద్యార్థులు కలిసి ఆదివారం యాంటీ డ్రగ్ యాంటీ సూసైడ్ పై నిట్ మెయిన్ గేట్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో నిట్ డైరెక్టర్ ఎన్ వి రమణ రావు రిజిస్ట్రార్ గోవర్ధన్ డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ పులి రవి కుమార్ స్ప్రింగ్ స్ప్రే సమన్వయకర్త వేణు వినోద్ అధ్యాపక సహాదారి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

ఆంధ్రప్రభ
Mon, 04 April 2022
https://epaper.prabhanews.com/c/67229764

నిట్‌లో 1016 మందికి ప్లేస్ మెంట్స్

కాజీపేట, వెలుగు: వరంగల్ నిట్ లో 1016 మంది స్టూడెంట్లకు ప్ లభించినట్లు డైరెక్టర్ ఎన్వీ రమణారావు తెలిపారు. గురువారం నిట్‌లోని అంబేద్కర్ ఆడిటోరియంలో నిర్వ హించిన అభినందన సభలో ఆయన మాట్లా డారు. నిట్‌కు చెందిన 630 మంది బీటెక్, 386 మంది పీజీ స్టూడెంట్లకు అంతర్జాతీయ కంపెనీల్లో ఉద్యోగాలు వచ్చాయన్నారు. గౌరవ్ సింగ్, ప్రియాన్ష్ మహేశ్వర్ అనే స్టూ డెంట్లకు అత్యధికంగా ఏడాదికి రూ.62.5ల క్షల వేతనానికి ఎంపికయ్యారన్నారు.

ఈనాడు
epaper.eenadu.net



ఉపన్యసిస్తున్న ఆచార్య రమణారావు, చిత్రంలో నిట్ ప్రొఫెసర్లు

సహస్ర కొలువుల సంబురం

వరంగల్ నిట్‌లో 2021-22 విద్యాసంవత్సరానికి వెయ్యి మంది విద్యార్థులు క్యాంపస్ ద్వారా ఉద్యోగాల్లో చేరారు. ఈ సందర్భంగా గురువారం సక్సెస్ మీట్ నిర్వ హించారు. నిట్ సంచాలకుడు ఆచార్య రమణా రావు మాట్లాడుతూ కెరీర్ ప్లానింగ్ అండ్ డెవల ప్‌మెంట్ సెంటర్ ద్వారా అఖండ విజయం సాధిం చామన్నారు. సాఫ్ట్‌వేర్, బ్యాంకింగ్, ఎడ్యుకే షన్, కోర్ ఇంజినీరింగ్, తదితర ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో ఉద్యోగాలు సాధించడంలో విద్యార్థులు విజయకేతనం ఎగురవేయడం సంతో షంగా ఉందని చెప్పారు. జీవితంలో క్రమశిక్ష ణతో ముందుకెళ్తే మరిన్ని విజయాలు సొంతం చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రొఫెసర్లు, డీన్లు, రిజిస్ట్రార్ తదితరులున్నారు.

● స్ప్రింగ్‌ట్రీ వసంతోత్సవంలో భాగంగా ఎథనిక్ డైట్ కార్యక్రమాన్ని బుధవారం రాత్రి నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో అలరించారు. యువతులు ర్యాంప్ వాక్ చేస్తూ సందడి చేశారు.

ఉద్యోగాలు సాధించిన అమ్మాయిల ఉత్సాహం

సక్సెస్ మీట్‌కు వస్తున్న విద్యార్థిని

-న్యూస్‌టుడే, నిట్ క్యాంపస్

Date : 25/03/2022 EditionName : TELANGANA(HANUMAKONDA) PageNo : 01

రామప్ప ఆలయంలో నిట్ విద్యార్థుల సందడి





ఆలయ ఆవరణలో నృత్యం చేస్తున్న విద్యార్థిని, క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నిట్ ప్రొఫెసర్లు

- ఆలయ విశిష్టతతో కూడిన క్యాలెండర్ ఆవిష్కరణ
- ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు

విద్యారణ్యపురి/వెంకటాపురం(ఎం): ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ క్లబ్ వరంగల్ నిట్ ఆధ్వర్యంలో ఆదివారం వరంగల్ నిట్ విద్యార్థులు రామప్ప ఆల యాన్ని సందర్శించారు. రామప్ప ఆలయ చరిత్ర, సంస్కృతిని వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృ త్యాల ద్వారా విద్యార్థులు తెలియజేశారు. వరంగల్ నిట్ అలుమినీ అసోసియేషన్ వరంగల్ చాప్టర్ క్యాలెండర్‌ను విద్యార్థులు, ప్రొఫెసర్లు కలిసి ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్‌లో రామప్ప ఆలయ విశిష్టత, యునెస్కో గుర్తింపు, వివిధ అంశా లను పొందుపర్చారు. క్యాలెండర్లను ఆలయ అర్చ కులకు అందజేశారు. నిట్ స్టూడెంట్స్ వెల్ఫేర్ డీన్ ప్రొఫెసర్ రవికుమార్, స్ప్రింగ్‌ట్రీ ఫ్యాకల్టీ కో-ఆర్డి నేటర్ ప్రొఫెసర్ వేణు మినోద్, నిట్ రిటైర్డ్ ప్రొఫెసర్ పాండురంగారావు, ఏక్ భారత్ శ్రేష్ఠ్, భారత్ క్లబ్ ఇన్‌చార్జ్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రాధసుధ, నిట్ వరంగల్ అలుమినీ అసోసియేషన్ వరంగల్ చాప్టర్ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రొఫెసర్ ఆనందకిషోర్, ప్రొ ఫెసర్ శ్రీనాథ్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు లోక వినోద్ నాయక్, జి.సురేందర్, రాచమల్ల ప్రశాంత్, యశోద, జీవన్, హరి, సాయిరెడ్డి పాల్గొన్నారు.

Thin Film Tech centre at NIT-W

SPECIAL CORRESPONDENT
HYDERABAD

The National Institute of Technology, Warangal, and Gaussian Optixs Pvt. Ltd., Pune, have signed a Memorandum of Understanding (MoU) for academic and research cooperation.

This was disclosed by NITW Director N V Ramana Rao and Gaussian Optixs director Kishore Kumar Aitha.

NITW professor and advisor CRRM CSRK. Prasad; NITW Registrar S. Goverdhan Rao, professor D. Dinakar were among those present.

Gaussian Optixs is into research, development and manufacturing of precision optics and electro optics and is serving industries like defence, aerospace, medical and research. Mr. Ramana Rao said the MoU will help in establishing a incubation centre for Thin Film Technology in NITW campus. It will also cover academic and research collaborations in the mutually interested areas, academic interactions and support leading to higher qualifications, exchange of academic and scientific information, exchange of students and faculty.



Director of NIT-Warangal N V Ramana exchanging an MoU with director of Gaussian Optixs Kishore Kumar Aitha at Warangal. ▪SPECIAL ARRANGEMENT

రామప్ప ఆలయంలో నిట్ విద్యార్థుల సందడి

- ఆలయ విశిష్టతతో కూడిన క్యాలెండర్ ఆవిష్కరణ
- ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు

విద్యారణ్యపురి/వెంకటాపురం(ఎం): ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ క్లబ్ వరంగల్ నిట్ ఆధ్వర్యంలో ఆదివారం వరంగల్ నిట్ విద్యార్థులు రామప్ప ఆలయాన్ని సందర్శించారు. రామప్ప ఆలయ చరిత్ర, సంస్కృతిని వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాల ద్వారా విద్యార్థులు తెలియజేశారు. వరంగల్ నిట్ అలుమినీ అసోసియేషన్ వరంగల్ చాప్టర్ క్యాలెండర్‌ను విద్యార్థులు, ప్రొఫెసర్లు కలిసి ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్‌లో రామప్ప ఆలయ విశిష్టత, యునెస్కో గుర్తింపు, వివిధ అంశాలను పొందుపర్చారు. క్యాలెండర్లను ఆలయ అర్చకులకు అందజేశారు. నిట్ స్టూడెంట్స్ వెల్ఫేర్ డీన్ ప్రొఫెసర్ రవికుమార్, స్ట్రింగ్‌ప్రీ ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ వేణు వినోద్, నిట్ రిటైర్డ్ ప్రొఫెసర్ పొందురంగారావు, ఏక్ భారత్ శ్రేష్ఠ, భారత్ క్లబ్ ఇన్‌చార్జ్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రాధసుధ, నిట్ వరంగల్ అలుమినీ అసోసియేషన్ వరంగల్ చాప్టర్ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రొఫెసర్ ఆనందకిషోర్, ప్రొఫెసర్ శ్రీనాథ్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు లోక వినోద్ నాయక్, జి.సురేందర్, రాచమల్ల ప్రశాంత్, యశోద, జీవన్, హరి, సాయిరెడ్డి పాల్గొన్నారు.



ఆలయ ఆవరణలో నృత్యం చేస్తున్న విద్యార్థిని

Over 1,000 NIT Warangal students land lucrative jobs

P LAXMA REDDY
Warangal

A total of 1,016 students from the National Institute of Technology, Warangal (NITW) landed jobs in different companies including multi-national firms this academic year through campus placements. While 839 students bagged jobs in the last academic year, this year the number crossed the 1,000 mark.

Due to the pandemic, the campus drives were conducted virtually. Nearly 250 companies visited the campus this year to hire talented students. In all, over 630 B.Tech and over 370 postgraduate students got placed in different companies. The top job offers were bagged by Gaurav Singh and Priyansh Maheshwari of B.Tech (CSE) final year,

Two students get placed with DE Shaw for Rs 62.5L each per annum. In all, over 630 B.Tech and 370 PG students got placed

who got placed with DE Shaw which offered them a salary package of Rs 62.5 lakh per annum each. Debrup Mondal was also offered Rs 57.5 lakh per annum by DE Shaw, while 15 students were placed in Microsoft which offered a salary package of Rs 45 lakh per year. While 50 students secured jobs in Oracle with a package ranging from Rs 27 lakh to Rs 32 lakh per year, 24 students got jobs in Qualcomm with a package of Rs 25 lakh to Rs 32 lakh per annum. "The number of students who got packages with more than Rs 20 lakh per annum is 220, and the average package is Rs 14.5 lakh per annum," said NITW Director N V Ramana Rao. A total of 630 out of 700 eligible B.Tech students got placed, while 386 out of 677 eligible P.G students (Includes M.Tech, MBA, MCA, M.Sc) got placed, and more than 450 pre-final year students received internship offers from different companies. "The stipend varies from Rs 20,000 to Rs 1.60 lakh," said Centre for Career Planning and Development, Head Dr Kiran Kumar K. Some top recruiters included DE SHAW, Microsoft, Meshoo, Arcesium, Oracle, Service now, Uber, Qualcomm, GoldmanSachs, Amazon, Adobe, among others.

యాంటీ డ్రగ్ యాంటీ సూసైడ్ పై అవగాహన ర్యాలీ

కాజీపేట ఏప్రిల్ 3ప్రభ న్యూస్...జాతీయ సాంకేతిక విద్యాసంస్థ లో జాతీయ సేవా పథకం (ఎన్ ఎస్ ఎస్) నిట్ విద్యార్థులు కలిసి ఆదివారం యాంటీ డ్రగ్ యాంటీ సూసైడ్ పై నిట్ మెయిన్ గేట్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈకార్యక్రమంలో నిట్డైరెక్టర్ ఎన్ వి రమణ రావు రిజిస్ట్రార్ గోవర్ధన్ డీన్ స్టూడెంట్వెల్ఫేర్ పులి రవి కుమార్ స్ప్రింగ్ స్ప్రే సమన్వయకర్త వేణు వినోద్ అధ్యాపక రహదారి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

రామప్పలో నిట్ స్టూడెంట్ల సందడి



ములుగు, వెంకటాపూర్(రామప్ప), వెలుగు: నిట్ స్టూడెంట్లు, ప్రొఫెసర్లు ఆదివారం రామప్పను సందర్శించారు. ఆలయ చరిత్ర, సంస్కృతిని తెలుసుకున్నారు. స్టూడెంట్స్ వెల్ఫేర్ డీన్ ప్రొఫెసర్ రవికుమార్, స్ప్రింగ్ స్ప్రీ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ వేణు వినోద్ మాట్లాడుతూ.. రామప్పకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు దక్కడానికి నిట్ రిటైర్డ్ ప్రొఫెసర్ పాండురంగారావు ఎంతో కృషి చేశారన్నారు. అనంతరం అల్యూమ్ని అసోసియేషన్ వరంగల్ చాప్టర్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్ లో రామప్ప విశేషాలను పొందుపర్చామన్నారు.

Article in Andhra Jyothi

ABN ఆంధ్రజ్యోతి

వ్యాయామ విద్యపై దృష్టి సారించాలి

వరంగల్ నిట్ ప్రొఫెసర్ రవికుమార్

చిలుపూర్, జూలై 5: మండలంలోని ఆయా గ్రామాల్లో గల ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో వ్యాయామ విద్యపై పీఈటీలు దృష్టి సారించాలని వరంగల్ నిట్ కళాశాల ప్రొఫెసర్ రవికుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని చిన్నపెండ్యాల ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఆయన విద్యార్థులతో కాసేపు ఆటలు ఆడించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు సెల్‌ఫోన్లు, ట్యాబ్‌లలో పొందుపరచే ఆన్లైన్ గేమ్స్ ఆడకుండా, సూర్యరశ్మి ప్రసరించే సమయంలో ఆటలు ఆడుకోవడంతో పాటు, వ్యాయామ విద్యను అలవర్చుకోవాలని సూచించారు. పీఈటీలు సైతం విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అనంతరం హెచ్ఎం రవీందర్‌రావు ప్రొఫెసర్ రవికుమార్‌ను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వంశీకృష్ణ, రాజు, షమీమ్, భవాని, స్వప్న, లక్ష్మీనారాయణ, ఉమ పాల్గొన్నారు.



విద్యార్థులతో వ్యాయామం చేయిస్తున్న ప్రొఫెసర్ రవికుమార్

Article in EENADU

పాఠశాల సందర్శన

చిల్పూరు: విద్యార్థి దశలోనే వ్యాయామంపై అవగాహన కలిగి ఉండాలని వరంగల్ నిట్ ప్రొఫెసర్ రవికుమార్ అన్నారు. మండలంలోని చిన్నపెండ్యాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా హెచ్ఎం రవీందర్‌రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులు ఆన్‌లైన్ గేమ్‌లపై మోజు పెంచుకున్నారని, దీనివలన అనర్థాలే తప్ప ఎలాంటి ఉపయోగం ఉండదన్నారు. ప్రతీ విద్యార్థి గంట పాటు వ్యాయామం చేయాలని



విద్యార్థులతో ప్రొఫెసర్ రవికుమార్

దీనివలన ఎంతో బాగుంటుందని తెలిపారు. ఉపాధ్యాయులు వంశీకృష్ణ, రాజు, షామీమ్, భవాని, స్వప్న, లక్ష్మీనారాయణ, ఉమ పాల్గొన్నారు.

Members of Institute Information Advisory Committee (IIAC)

Sl. No.	Department	Name of In charge of Department Information	Designation	Mobile number	E-mail
1	ADVISOR (QA&AA)	Dr. S. Srinivasa Rao	Professor	8332969313	Advisor_qaaa@nitw.ac.in sneni@nitw.ac.in
2	ASSOCIATE DEAN (ACADEMIC AUDIT)	Dr. K. Thangaraju	Professor	8332969720	asd_aa@nitw.ac.in
3	CIVIL	Dr. R.Ramesh Nayaka	Assistant Professor	9962262909	rameh.n@nitw.ac.in
4	ELECTRICAL	Dr. T.VinayKumar	Assistant Professor	9885281148	vinaykumar@nitw.ac.in
5	MECHANICAL	Dr. P Vamsi Krishna	Professor	8332969371	vamsikrishna@nitw.ac.in
6	ECE	Dr. G. Arun Kumar	Assistant Professor	9491065971	g.arun@nitw.ac.in
7	M&M	Dr. G. Brahma Raju	Associate Professor	8332969389	gbraju@nitw.ac.in
8	CHEMICAL	Dr. Sampath Kumar	Assistant Professor	8497968889	pskr@nitw.ac.in
9	CSE	Dr. R. Padmavathy	Associate Professor	9440173819	rpadma@nitw.ac.in
10	BIOTECH	Dr. Priya	Assistant Professor	9167474235	priyap@nitw.ac.in
11	MATHEMATICS	Dr. Y. Srinivasa Rao	Assistant Professor	9494776866	ysr@nitw.ac.in
12	PHYSICS	Dr. Jayalakshmi	Associate Professor	8332969477	jayalakshmiv@nitw.ac.in
13	CHEMISTRY	Dr. S. Nagarajan	Associate Professor	9940430715	snagarajan@nitw.ac.in
14	SOM	Dr. P. R. C. Gopal	Assistant Professor	9843716992	prcgopal@nitw.ac.in
15	HUMANITIES&SOCIAL SCIENCES	Dr. Madhumathi P.	Assistant Professor	9943401929	madhumathi.p@nitw.ac.in
16	Centre for Career Planning & Development	Dr. M J Devidson	Head, (CCPD)	9490165357	ccpd_hod@nitw.ac.in
17	General Coordinator-I	Dr. S. Vidyasagar	Associate Professor	9490164976 8332969463	vidyasagars@nitw.ac.in
18	General Coordinator -II	Dr. T. Rahul	Assistant Professor, SOM	8978264848	rahult@nitw.ac.in

Published by Institute Information Advisory Committee (IIAC), NIT Warangal

Email: editor_newsletter@nitw.ac.in